నేటి దినపత్రిక
# సూర్య
కర్నూలు | నంద్యాల
బుధవారం | 11 అక్టోబర్ 2023 పేజీలు 8

శ్రీశైలంలో దసరా మహోత్సవాలకు

## ముఖ్యమంత్రికి ఆహ్వానం


సీఎంకి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న దృశ్యం

**శ్రీశైలం, మేజర్‌న్యూస్:**
శ్రీశైల మహా క్షేత్రంలో ఈనెల 15 నుండి 24వ తేదీ వరకు దసరా మహోత్సవాలను అత్యంత వైభవంగానిర్వహించనున్నారు. ఈమేరకు శ్రీశైల పుణ్యక్షేత్రంలో నిర్వహించే దసరా మహోత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను దేవస్థానం తరపున అందజేశారు. మంగళవారం అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డిని కలిసి ఉత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి

మిగతా 2లో


తరగతి గదిలోనే మందులను అందజేస్తున్న దృశ్యం

అష్టకష్టాల

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

- క్యాంపు సౌకర్యాల నిర్వహణలో చేతులెత్తేస్తున్న అధికారులు
- హెల్త్ క్యాంపులపై ప్రజల్లో తగ్గిన ఆసక్తి
- సౌకర్యాలు నిల్... వైద్య సేవలు డల్

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్ :**
జగన్ ప్రభుత్వం పేదల ఆరోగ్యంపై పెద్ద పీట వేస్తూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వైద్య సేవలు అందించి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికే ప్రత్యేక ప్రణాళిక రచించింది. ఇందు కోసం గ్రామీణ వైద్యసిబ్బంది, ప్రభుత్వ వైద్యాధికారులు, స్పెషలిస్టు డాక్టర్లతో ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందించాలన్నదే ప్రధాన ఉద్దేశ్యం . ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్యాంపు నిర్వహణకు రూ.30 వేల నిధులు వెచ్చిస్తుంది. ప్రజలకు, వైద్యాధికారులకు కావాల్సిన

మిగతా 2లో

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**
నీటిపారుదల కింద పంటలు సాగు చేస్తున్న రైతులకు నీటి విడుదలపై గ్రామాల్లో నీటి పారుదల శాఖ అధికారులు దండోరాలు వేయించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి సూచించారు. లేదంటే రైతులు నీరు ఎప్పటి వరకు వస్తుందో తెలియక పంటలు సాగు చేసుకుని నష్టపోతారని అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జడ్పీ 1,2,3,4 మరియు 7వ స్థాయి సంఘాల సమావేశాలు జడ్పి చైర్మన

మిగతా 2లో



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

సాగునీటి విడుదలపై

## రైతులకు అవగాహన కల్పించాలి


హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు

- ఈనెలాఖరుకు మించి నీరివ్వలేమన్న హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ
- కెసి కింద నవంబర్ వరకు సాగునీరిస్తాం : ఎఐ
- వ్యవసాయాధికారుల సమన్వయ లోపంతో రైతులకు నష్టం
- సమావేశాలకు హాజరు కాని అధికారులకు నోటీసులివ్వండి
- జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:**
జిల్లాలో రైల్వే గేట్లపై రోడ్డు ఓవర్ బ్రిడ్జిల నిర్మాణాలకు కేంద్ర ప్రభుతువ అధికారులకు తగిన విధంగా సహకరించాలని జిల్లా కలెక్టర్ జి.సృజన సంబంధితాధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో రైలు ఓవర్‌బ్రిడ్జి నిర్మాణ పనులపై సంబంధితాధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర

కేంద్ర ప్రభుత్వాధికారులకు

## సహకరించండి

- కర్నూలు జిల్లా కలెక్టర్ జి.సృజన


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జి.సృజన

ప్రభుత్వ భారత్ మాల ప్రాజెక్టు కింద రైల్వేశాఖకు చెందిన గతిశక్తి ప్రాజెక్టుల సంయుక్తంగా జిల్లాలోని తొమ్మిడి రైల్వే లెవల్ క్రాసింగ్‌పైన రోడ్డు ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలకు 100శాతం నిధులు సంయుక్తంగా భరిస్తుందన్నారు. జిల్లాలోని 9రైల్వే లెవల్ క్రాసింగ్‌ల

మిగతా 2లో


మృతి చెందిన 18 రోజుల బాలుడు

మతిస్థిమితం లేని

## తల్లి దారుణం

కుమారుడిని గొంతుకోసి చంపిన వైనం

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :**
మతిస్థిమితం లేని తల్లి కన్న కుమారుడిని కత్తితో గొంతు కోసి దారుణంగా హత్య చేసింది. ఈ ఘటన నంద్యాల పట్టణంలోని గాంధీనగర్‌లో చోటు చేసుకుంది. గాంధీ నగర్ ప్రాంతానికి చెందిన మహేష్ ,

మిగతా 2లో


మున్సిపల్ కార్యాలయం

అధికారుల పథకంతోనే

## జూనియర్ ఉద్యోగుల బలి

- జూనియర్ అసిస్టెంట్లతో సీనియర్ అసిస్టెంట్ల పనులు
- డబ్బులు మాకు... శిక్షలు మీకు అన్న వైనం
- ఇద్దరు కిందిస్థాయి ఉద్యోగులు ఎసిబికి బలి
- జూనియర్ అసిస్టెంట్ల నోరు మెదిపితే మెమోలు ఇస్తారన్న భయం
- సీనియర్లుండగా జూనియర్లతో పని చేయించడంపై ఆంతర్యమేమిటో..?
- అసలు దోషులను ప్రజలు ముందు పెట్టాలి

2లో

సూర్య



(మొదటిపేజీ తరువాయి)

వై.పాపిరెడ్డి అధ్యక్షతన, 5వ సమావేశం పగిడ్యాల జడ్పిటిసి పి.దివ్య, 6వ హొళగుంద జడ్పిటిసి కె.బుజ్జమ్మ అధ్యక్షతన నిర్వహించారు. సమవేశాల్లో ఆయా శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు.

- శ్రీశైలంలో ఇప్పుడున్న నీటి ఆధారంగా హెచ్ఎన్ఎస్ఎస్ కింద ఈ నెలాఖరుకు మించి సాగునీరు ఇచ్చేందుకు హామీ ఇవ్వలేమని ఆ శాఖ అధికారి రామగోపాల్ తెలిపారు.
- కెసి కెనాల్ కింద 90 వేల ఎకరాలకు నవంబర్ నెలాఖరు వరకు ఇచ్చేందుకు నీరు సంవృద్ధిగా ఉందని మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ రెడ్డి శేఖర్‌రెడ్డి తెలిపారు.

ఈసందర్భంగా జడ్పి చైర్మన్ పాపిరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో అధికారుల సమన్వయ లోపం కనిపిస్తుందని అసహనం వ్యక్తం చేశారు. రబీ సీజన్‌లో ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై అందించే శనగ విత్తనాలు నేటికీ పూర్తి స్థాయిలో అందించకపోవడం

సాగునీటి విడుదలపై...

# రైతులకు అవగాహన కల్పించాలి

దారుణమన్నారు. సరైన సమయంలో వర్షం కురిసింటే రైతులకు అన్యాయం జరిగేదని, రైతులకు ముందుగానే ఇస్తేనే ఉపయోగమన్నారు. లేదంటే ప్రైవేట్ వ్యాపారుల వద్దకొని విత్తుకునేవారని, ప్రభుత్వం నుంచి ఇచ్చినా ఉపయోగం ఉండేది కాదన్నారు. ఆర్‌బికె, విఎఎ, అగ్రికల్చర్ ఏఓ, ఎడి,జెడి స్థాయిలో సమన్వయ లోపం కనిపిస్తుందని, దీనిని సరి చేసుకోవాలని చెప్పారు. ఇప్పటికైనా ఏఏ ఆర్‌బికెల్లో శనగలు ఎంత స్టాక్ ఉందో నివేదిక ఇవ్వాలని నంద్యాల జిల్లా అధికారులనుద్ధేశించి అన్నారు. పెండింగ్‌లో ఉన్న మినీ గోకుళం బిల్లులు ఎంత వరకు వచ్చాయని, వాటిని క్లీయర్ చేయాలని సూచించారు. కొలిమిగుండ్ల మండలంలోని గ్రామాల్లో శుద్ధజల యంత్రాలు పాడైమూతపడ్డాయని, వాటిని వినియోగంలోకి తీసుకురావాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ అధికారులకు చెప్పారు. సిపిడబ్ల్యుఎస్ పథకం కింద నీరు వనరులను వనియోగించాలని తెలిపారు.

ః మండలంలో మిరప రైతులు పంటలు సాగు చేయాలంటే భయపడుతున్నారని, వైరస్‌ల వల్ల నష్టపోతున్నారని, రైతులకు తగు సూచనలు చే యాలని కొత్తపల్లి జడ్పిటిసి సుధాకర్ రెడ్డి అధికారుల దృష్టికి తెచ్చారు.

ః ఓర్వకల్లు ఎంఇఒ ట్రాన్స్‌ఫర్ అయ్యారు. కానీ ఎంపిడిఓ ఎందకు రిలీవ్ చేయడం లేదని, నిబంధనలను అధికారులు ఎందుకు పాటించడం లేదని ప్రశ్నించారు.

ః దేవనకొండ మండలంలో 20 వేల ఎకరాల్లో వేరు శనగ సాగు చేశారని, ఇప్పటికే నీరు సరిగ్గా అందివ్వలేకపోతున్నారని, హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు నీరు అందించి రైతులను కాపాడాలన్నారు.

ః మండలంలో సాగు, తాగునీటి కొరత ఉ ందని, అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పరిష్కారం చూపడం లేదన్నారు. గాజులదిన్నె నుంచి నీటి సరఫరా చేయాలన్నారు.

**నోటిసీలివ్వండిః** స్టాండింగ్ కమిటీ సమావేశాలకు వరుసగా హాజరుకాని అధికారులకు షోకాజ్ నోటీస్ ఇవ్వాలని జడ్పి చైర్మన్ సిఇఒకు సూచించారు. ఇప్పటి వరకు నిర్వహించిన స్థాయి సంఘ సమావేశాలకు హాజరుకాని నంద్యాల, కర్నూలు నేషనల్ హైవే అధికారులకు నోటీసులు ఇవ్వనున్నట్లు సిఈఒ తెలిపారు. ఈ సమావేశంలో జడ్పి సిఈఒ జి.నాసరరెడ్డి, డిప్యూటీ సిఈఇ వెంకట సుబ్బారెడ్డి, ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో దసరా మహోత్సవాలకు

## ముఖ్యమంత్రికి ఆహ్వానం

(మొదటిపేజీ తరువాయి)

(దేవదాయశాఖ)కొట్టు సత్యనారాయణ,(శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు శిల్పా చక్రపాణిరెడ్డి,దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి తదితరులు ముఖ్యమంత్రిని కలిసి ఉత్సవాలకు ఆహ్వానించారు.ఈ సందర్భంగా సీఎంకి వేద ఆశీర్వచనంతో శేషవస్త్రాలు, ప్రసాదాలు, శ్రీస్వామి,అమ్మవార్ల జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ స్పెషల్ సీఎస్ కరికాల్ వలవన్,దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ,ఈవో పెద్దిరాజు,ట్రస్ట్ బోర్డు సభ్యులు వున్నారు.అలాగే దసరా మహోత్సవాల ఆహ్వాన పత్రికను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి,దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణలకు కూడా అందజేసి ఆహ్వానించారు.

## కేంద్ర ప్రభుత్వాధికారులకు సహకరించండి

(మొదటిపేజీ తరువాయి)

దగ్గర బ్రిడ్జిల నిర్మాణానికి జిల్లా యంత్రాంగం అన్ని విధాల సహకరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ నాగరాజు, పంచాయతీరాజ్ ఎస్ఈ సుబ్రమణ్యం, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, ట్రాన్స్‌కో ఎస్ఈ ఉమాపతి, సంబంధిత శాఖల ఇంజనీర్లు, రైల్వే ఇంజనీర్ పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని తల్లి దారుణం

(మొదటిపేజీ తరువాయి)

వివాహం చేసుకున్నారు. గతంలో వీరికి ఒక బాబు పుట్టి మరణించాడు. గత నెల మరో బాబుకు షబు జన్మనిచ్చింది. గత కొద్దిరోజులుగా ఆమె మానసిక స్థితి సరిగ్గా లేదని మానసిక వ్యాధితో బాధపడుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. మంగళవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా కేకలు వేస్తూ ఇంట్లోని కత్తితో 18 రోజుల కుమారుడిని గొంతు కోసింది. బాబు కేకలు విన్న స్థానికులు ఇంట్లోకి వచ్చి చూడగా రక్తపు మడుగులో బాబు పడి ఉన్నాడు. వెంటనే గాయపడిన బాలుడిని చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. కాగా షబు సృహ కోల్పోయి పడిపోయింది. చికిత్స నిమిత్తం ఆమెను ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు కర్నూలుకు తరలించారు. సమాచారం అందుకున్న త్రీ టౌన్ సీఐ నరసింహులు సిబ్బందితో కలసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## అంబికా శిశుకేంద్రం సందర్శన

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ సి.హెచ్.వెంకటనాగశ్రీనివాసరావు**



**కర్నూలులీగల్, మేజర్‌న్యూస్ :** ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కర్నూలు నగరంలోని అంబికాశిశుకేంద్రం ను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సిహెచ్ వెంకట నాగ శ్రీనివాసరావు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసిక వికలాంగులకు కూడా సమాజంలో మిగతా వారి లాగానే జీవించే హక్కు కలదని పేర్కొన్నారు. మానసిక వికలాంగుల హక్కులకు భంగం కలిగితే వారిపై కఠిన చర్యలు కలవని తెలిపారు. మానసిక ఆరోగ్యం బాగా లేని వారికి వైద్య చికిత్సలు నిర్వహిస్తే ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. మీకు ఏవిధమైన న్యాయ సహాయం కావాలంటే కర్నూలు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ను సంప్రధిస్తే ఉచిత న్యాయ సహాయంను అందిస్తామన్నారు. NALSA (మానసిక రోగులు మరియు వికలాంగులకు చట్టపరమైన సేవలు) పథకం, 2015 గురించి తెలియజేశారు. అనంతరం వారికి బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంబికాశిశుకేంద్రం కో ఆర్డినేటర్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు, మానసిక వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

# అష్టకష్టాల జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

(మొదటిపేజీ తరువాయి)

సౌకర్యాలు కల్పించేలా మార్గదర్శకాలు జారీచేసింది. ఇందుకు విరుద్ధంగా మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సౌకర్యాలు లేక వెలవెలబోతున్నాయి. కనీసం వైద్యాధికారులకు కూర్చోవడానికి వసతులను ఏర్పాటు చేయడం లేదని సిబ్బందితో సహా అక్కడికి వచ్చిన రోగులు ప్రశ్నిస్తున్నారు. కేవలం వచ్చిన అధికారులకు భోజన వసతి ఏర్పాటు చేసి పంచాయతీ కార్యదర్శులు చేతులు దులుపుకుంటున్నారు. రోగులకు కూర్చోవడానికి వసతి, వైద్య సిబ్బంది సరైన వసతులు లేవని ఆందోళన చెందుతున్నారు. మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎండకు పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అటు రోగలకు ఇచ్చే మందులు హైస్కూల్‌లోని విద్యార్థుల మధ్యనే ఏర్పాటు చేయడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. వైద్యాధికారులకు ప్రభుత్వం కల్పించిన సౌకర్యాల్లో స్నాక్స్, నీటి సౌకర్యాలు అరకొరగానే ఉండటంతో అక్కడే ఉన్న అంగన్‌వాడీ సిబ్బంది తమ సొంత నిధులతో ఏర్పాటు చేసిన స్టాల్ నుంచి వైద్యాధికారులకు అందజేయడం కొసమెరుపు. పంచాయతీ కార్యదర్శులు ఇంత నిర్లక్ష్యంగా ఉన్నా మండల స్థాయి అధికారులు కేవలం మొక్కుబడిగా మాత్రమే ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి హాజరవుతున్నాయని, అక్కడ రోగులకు, వైద్యాధికారులకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన మండల అధికారులు మీన మేషాలు వేస్తూ చూస్తుండటం గమనార్హం. మంగళవారం జరిగిన నియోజకవర్గ హెల్త్ క్యాంపుకు నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వరరెడ్డి, ఎంపిపి దేరెడ్డి చిన్న సంజీవరెడ్డిలు పరిశీలించారు. 673 మందికి వైద్య సేవలు అందజేశామని డా. భావనరెడ్డి, డా. దినేష్‌లు తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున హెల్త్‌క్యాంపులు జరుగుతున్నా ప్రజల్లో క్యాంపులపై ఆసక్తి తగ్గుతుంది. గ్రామీణ విలేజ్ క్లినిక్‌ల ద్వారా సుమారు 1800 మంది నుంచి 2 వేల వరకు ఓపి చూస్తుండగా ఆరోగ్య సురక్ష కార్యక్రమం 15 రోజుల నుంచే ఆయా గ్రామాల్లో విస్తృతంగా పరీక్షలు నిర్వహిస్తున్నా 500 నుంచి 700 ఓపిలే వస్తుండటం గమనార్హం. ఎక్కువ సంఖ్యలో బ్లడ్ , షుగర్ టెస్ట్‌లు, గర్భవతిల పరీక్షలు ఉండటం విశే షం. ఈ వైద్య శిబిరంలో ఎంపీడీవో వాసుదేవగుప్తా, పిహెచ్ఎన్ మాధవి, ఎంఎల్‌హెచ్‌పిలు ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్, లీగల్ మెట్రోలజీ అధికారుల దాడులు





దాడులు నిర్వహిస్తున్న అధికారులు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని భూపాల్ కాంప్లెక్స్‌లో ఉన్న దుకాణాలపై మంగళవారం విజిలెన్స్, లీగల్ మెట్రోలజీ అధికారులు దాడులు నిర్వహించారు. మాన్యుఫ్యాక్చరింగ్ అడ్రస్, పేరు, ఎమ్మార్పీ, కన్‌జ్యూమర్ కంప్లెయింట్ నెంబర్, డేట్ ఆఫ్ ప్యాకేజీ లేకుండా వస్తువులను అమ్ముతున్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో 18మొబైల్ షాపుల యజమానుకలు రూ.1.93లక్షలు జరిమానా విధించారు. ఈ దాడుల్లో విజిలెన్స్ సీఐలు కేశవరెడ్డి, నాగరాజు, సునిల్‌కుమార్, రామక్రిష్ణ, లీగల్ మెట్రాలజీ సీఐ జనార్ధన్ పాల్గొన్నారు.

అధికారుల పథకంతోనే

## జూనియర్ ఉద్యోగుల బలి...



**ఆదోని, మేజర్‌న్యూస్ :** మున్సిపల్ అధికారులు పథకంతోనే జూనియర్ అధికారులను ఏసిబి వాళ్లకు బలి చేశారు. జూనియర్ అసిస్టెంట్లుగా ఉన్న ఉద్యోగులను సీనియర్ అసిస్టెంట్ల పోస్టులను ఇచ్చి పని చేయిస్తూ, ఉద్దేశ్యపూర్వకంగానే వారిని బలి చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నారు. ఈ తతంగం అంత అక్రమ సంపాదన చేసేందుకు అధికారుల పథకంలో ఓ భాగమని కార్యాలయ సిబ్బందిలో జరుగుతున్న చర్చ. ఇది జూనియర్ సిబ్బంది అయితే తమను ప్రశ్నించారన్న ఉద్దేశ్యంతోనే వారికి సీనియర్ అసిస్టెంట్ల పోస్టును కట్టిపెట్టి వారి ద్వారా పనికి ఓ రేటు కట్టి బేరం కుదిరించి అక్రమ సంపాదనను వారి ద్వారా ఉన్నతాధికారులే తీసుకుంటున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఎందుకంటే కొత్త వారు జూనియర్ అసిస్టెంట్‌గా పని నేర్చుకోవాల్సిన వారిని సీనియర్ అసిస్టెంట్లుగా చేయమని అధికారులే ఒత్తిడి చేయడంపై దాగి ఉన్న అంతర్యమేమిటో కార్యాలయంలో సీటుకు తగ్గ సీనియర్ అధికారులు అయినట్టువంటి 1. కృష్ణ చరణ్ సి-1 2. కృష్ణ ఎఫ్-1, 3.జావిద్ ఈ-2, 4. మహాలక్ష్మీ ఎఫ్-2, 5, నిఖిల్ ఈ-1, ఎందుకు పని చేస్తున్నారన్న ప్రశ్నలు వెలువెత్తుతున్నాయి. ఈ స్థానంలో పనిచేసేందుకు సీనియర్ అధికారులు ఉన్నా, ఎందుకు నియమించలేదు..? రూ.కోట్లు విలువ చేసే బిల్లులను చేసే పనుల్లో జూనియర్లను నియమించింది. అధికారుల తప్పు కాదా..? జూనియర్లతో తప్పు చేయించి వారి ద్వారా వచ్చే అక్రమ సంపాదనను తీసుకునేందుకు ఈ కుట్ర పన్నెరా.. అన్న ఎన్నోప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. జూనియర్ అధికారులకు కనీసం ప్రమోషన్ కూడ పూర్తికాకుండా వారి జీవితాన్ని, కుటుంబాలను రోడ్డుపైకి నెట్టారంటే అందుకు కారణం ఉన్నత స్థాయి అధికారులే అంటూ ఏసిబి వలలో చిక్కుకున్న జూనియర్ అసిస్టెంట్లు చెప్పుకుంటూ, కన్నీరు విడిచిన సంఘటన లేకపోలేదు. మా ద్వారా పాపం చేయించేది అధికారులే చేయకపోతే మెమోలు ఇవ్వడం.. విధుల నుండి తొలగిస్తారన్న భయం వారిని వెంటాడేదట. అసలు ఏ ఫైల్‌కు ఎంత తీసుకోవాలన్న సంగతి కూడ ఉన్నత స్థాయి అధికారుల దిశ నిర్దేశంతోనే మేము పని చేయాల్సి వస్తుందని కన్నీరు మున్నీరుగా జూనియర్ అసిస్టెంట్లు వారి కుటుంబ సభ్యులతో చెప్పుకుంటున్నట్లు సమాచారం. మున్సిపల్ కార్యాలయంలోనే సీనియర్ అసిస్టెంట్ స్థానానికి తగిన అనుభవం, తగిన వ్యక్తులు 1. లవకుమార్, ఆర్.ఓ 2, ఉరుకుందమ్మ జి-1, 3, చంద్రమోహన్ జి-2, 4. శ్రీనివాసులు ఆర్.ఓ 5, జుబేదాబేగం హెచ్-1, ఇద్దరు అధికారులు ఉన్న వారికి మాత్రం సీనియర్ అసిస్టెంట్ సీటు కేటాయించకపోవడంపై రహస్యం ఏమిటో తెలియాల్సి ఉంది. ఏది ఏమైనా ఆదోని మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతిపై విచారణ చేపట్టి దోషులను ప్రజల వద్ద శిక్షించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

**ఈ2 స్థానానికి రావాల్సిన అధికారి సెలవులోనే...**

జూనియర్ అధికారులకు పనిభారం రూ.కోట్ల విలువ చేసే ఈ2 సీనియర్ అధికారులకు ఇవ్వాల్సిన స్థానాన్ని ఓ అధికారికి కేటాయించడం జరిగింది. అయితే తాను ఆ సీట్‌లో పనిచేయలేనట్లు అధికారి సెలవులోనే వెళ్ళిపోయినట్లు తెలిసింది. తనతో కూడ అధికారులు తప్పు చేయిస్తారన్న భయంతో సదరు అధికారి సెలవులో వెళ్ళిపోయినట్లు సమాచారం.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యం చేరుకోవాలి

**ట్రాఫిక్ నియంత్రణ అవగాహన కొరకు ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ సౌజన్యంతో సైన్ బోర్డులను ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పోలీసులు..**




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యం చేరుకోవాలని జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి అన్నారు. మంగళ వారం పట్టణంలోని ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ జె.కళ్యాణ్‌కుమార్‌రెడ్డి నంద్యాల పట్టణంలో రోడ్డు ట్రాఫిక్ నిబంధనలగురించి ప్రజలకు అవగాహన కల్పించడం కొరకు 100 సైన్ బోర్డులను తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల నివారణకు తమ వంతు సహాయంగా నంద్యాల జిల్లా పోలీస్‌కార్యాలయంలోజిల్లాఎస్పీ రఘువీర్‌రెడ్డికి అందజేసారు. అనంతరం జిల్లా ఎస్పీ తన ఛాంబర్‌లో వాటిని ఓపెన్ చేసి వీటిని నంద్యాల పట్టణంలోని ముఖ్యమైన కూడల్లలో,రద్దీప్రదేశాలలో, యాక్సిడెంట్లు జరిగే బ్లాక్ స్పాట్‌ల వద్ద ఏర్పాటు చేయాలని నంద్యాల ట్రాఫిక్ ఇస్మాయిల్‌ను ఆదేశించారు.ఈ సందర్భంగాఎస్పీ మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్యను దృష్టిలో ఉంచుకొని పోలీస్ శాఖ చేసే కృషికి సహాయపడాలని రోడ్డు ప్రమాదాల కొరకు తమ వంతు సహాయంగా పోలీస్ శాఖ సూచనల మేరకు 100 సైన్ బోర్డులను తయారు చేయించి పోలీస్ శాఖకు అందించిన ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ యాజమాన్యం ను అభినందించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యం చేరాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ జి.వెంకటరాముడు నంద్యాల ట్రాఫిక్ సిఐ ఇస్మాయిల్ ఎల్ కె ఆర్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ జె కళ్యాణ్ కుమార్ రెడ్డి మరియు అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఎస్. బాబీ పాల్గొన్నారు.

# స్వామి, అమ్మవార్లకు 101 టెంకాయలు సమర్పణ

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః**

మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడి అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ, పత్తికొండ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ కేఈ.శ్యాంబాబు ఆదేశాలనుసారం మంగళవారం మండల సమీపంలోని బ్రహ్మగుండం క్షేత్రంతోపాటు వెల్దుర్తి గ్రామ దేవత ఎల్లమ్మ తల్లి దేవాలయంలో స్వామి, అమ్మవార్లకు 101 టెంకాయలను మండల టిడిపి నాయకులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు టి.బలరాంగౌడ్, టిడిపి సీనియర్ నాయకులు బొమ్మన శివశంకర్‌రెడ్డి, బొమ్మన రామకాంత్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.


బ్రహ్మగుండం క్షేత్రంలో టెంకాయలు సమర్పిస్తున్న టిడిపి నాయకులు

# రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ ఐజి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :**

సబ్ రిజిస్టర్ కార్యాలయ పరిధిలో తక్కువ సమయంలోనే త్వరగా రిజిస్ట్రేషన్ అయ్యేలా చర్యలు తీసుకున్న స్టాంపు అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఐజి రామకృష్ణ నిర్ణయాన్ని స్వాగతిస్తు న్నామని దస్తావేజు లేఖకులు అన్నారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారి ఐజి తీసుకొచ్చిన 2.0 నూతన విధానం ద్వారా త్వరితగతిన రిజిస్ట్రే షన్ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. ఈ విధానంపై ప్రజలు ఎలాంటి అపోహలు పడవద్దు అన్నారు. మా మీద నమ్మకంతో మా దగ్గరకు వస్తే మేము వారికి ఉచితంగా సర్వీస్ అందజేస్తామన్నారు. తక్కువ సమయంతో ఇంటి వద్దనుండే రిజిస్ట్రేషన్ దరఖాస్తు చేసుకోవచ్చన్నా రు. నాటినుండి నేటి వరకు మేము ప్రజలకు సహాయకులుగానే పని చేశామని కొత్త విధానం గురించి తెలియని వారికి తమ దగ్గరకు వస్తే సహాయం చేయడం జరుగుతుందన్నారు.

# మిరప సాగులో తామర పురుగులను నివారించే ఉత్పత్తులను ఉపయోగించండి

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :**

దక్షిణాది రాష్ట్రాలలో 50నుంచి 80 శాతం వరకు మిరప పంట రసం పీల్చే కీటకాల్లో అతి ముఖ్యమైన గ్రూప్ లలో తామర పురుగు (త్రిప్స్) ఒకటని. ఈ తామర పురుగులను నివారించే ఉత్పత్తులను ఉపయోగిస్తే అధిక పంట దిగుబడులు సాధించవచ్చని గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సిఇఒ ఎన్‌కె.రాజవేలు పేర్కొన్నారు. మిరప సాగు తామర పురుగు నివారణపై మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకలోని మిర్చి రైతులకు త్రిప్స్ సంభా వ్య ముప్పుగా కొనసాగుతోందన్నారు.త్రిప్ పై సమర్ధవంతంగా పని చేసే ఉత్పత్తులను వాడడం ద్వారా పంటను తెగుళ్లు మరియు కీటకా ల నుండి రక్షణ పొందవచ్చన్నారు.మిరప పంట ఉపరితలాన్ని, మిరప మొక్క భాగాల నుండి కణ రసాన్ని త్రిప్స్ పీలుస్తాయన్నారు. దీని ఫలితంగా పువ్వులు ఎండిపోవడం వల్ల పంట దిగుబడి తగ్గు తుందన్నారు. రైతులు త్రిప్స్‌ను పూర్తిగా ఎదుర్కొనేందుకు సహాయ పడే ఉత్పత్తిని సరిగ్గా ఉపయోగించడం చాలా ప్రధానమని పేర్కొన్నా రు.మిరప సాగులో మొదటి పిచికారీగా గ్రేసియా, 15-25 రోజుల మధ్య గ్రేసియా ఆర్మురాక్స్ ఉపయోగించినప్పుడు సమర్థవంతమైన రక్షణను అందిస్తాయన్నారు.ఇతర రసాయనాల తో పోలిస్తే త్రిప్స్, పంట తినేసే తెగుళ్లపై గ్రేసియా నియంత్రణ అధికమన్నారు. పురుగుమందుల ఉపయోగంపై రైతులకు ఎల్లప్పుడు అవగాహన కల్పిస్తూనే ఉంటామని ఆయన పేర్కొన్నారు.

## చెరుకుచెర్లలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :** మిడ్తూరు మండల పరిధిలోని చెరుకుచెర్ల గ్రామంలో ఎంపీడీవో జీఎన్‌ఎస్‌రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహశీల్దార్ ప్రకాశ్ బాబు, తలముడిపి పిహెచ్‌సి సెంటర్ నుంచి డా. మద్దిలేటిలు పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటు చేస్తూ బిపి, షుగర్ తదితర వైద్య సదుపాయాలను గురించి ప్రజలకు వివరించడం జరిగింది. 618కి పైగా ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగిందని, వారికి పోషక విలువల, ఆహార పదార్థాలపై తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఇఓఆర్‌డి పక్రుద్దీన్, ఎంఆర్ఐ మహమ్మద్ హుసేని, సర్పంచ్ మరియమ్మ, ఉప సర్పంచ్ నారాయణరెడ్డి, స్పెషలిస్టు వైద్యులు, ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, పంచాయతీ కార్యదర్శి, వాలంటీర్లు పాల్గొన్నారు.



## విద్యార్థులు సర్టిఫికేట్లు తీసుకెళ్ళండి

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః**

2023 విద్యా సంవత్సరంలో మార్చి, మే నెలలో నిర్వహించిన ఇంటర్మీడియట్ పబ్లిక్, సప్లిమెంటరీ పబ్లిక్ పరీక్షలలో ఉత్తీ ర్ణులైన ఇంటర్ విద్యార్థినీ, విద్యార్థులు వారికి యొక్క ఇంటర్ మార్కులి స్టులను వెల్దుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వచ్చి తీసుకెళ్ళాలని మంగళవారం ప్రిన్సిపాల్ నాగభూషణరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున విద్యార్థులు కళాశాలకు వచ్చే సమయంలో తమ వెంట స్మార్ట్ ఫోన్ తీసుకొని రావాలని, మరింత సమాచారం కొరకు 8019282708 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## 12న వాహనాల వేలం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** కర్నూలు తాలూకా పోలీసుస్టేషన్‌లో ఈ నెల 12వతేదీన వాహనాల వేలం నిర్వహిస్తున్నట్లు తాలూకా స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపారు. 36బైక్‌లు,15ఆటోలు,11ఫోర్ వీలర్లకు వేలం నిర్వహించబడుతుందన్నారు. ద్విచక్రవాహనాల కోసం రూ.5 వేలు, ఆటోలు, ఫోర్‌వీలర్‌ల కోసం రూ.10వేలు ధరావత్తు చెల్లించి టోకెన్ తీసుకోవాలన్నారు. టోకెన్ ఉన్నవారు మాత్రమే వేలం పాటల్లో పాల్గొనాలన్నారు. ఒకవేళ వేలంలో వాహనం రానివారికి చెల్లించిన ధరావత్తు తిరిగి ఇవ్వడం జరుగుతుందన్నారు. వేలం పాటలో వాహనాలను పొందిన వారు వేలంలో పాడిన సమ్మును 18శాతం జీఎస్టీతో కలిపి వేలం అయిపోయిన వెంటనే చెల్లించాలన్నారు.




# సెక్యూరిటీ గార్డు ఆత్మహత్యాయత్నం


ఆత్మహత్యయత్నంకు పాల్పడిన పద్మావతి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :**

ప్రభుత్వాసుపత్రిలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్న పద్మావతి అనే మహిళ పై అధికారుల వేధింపులు తాళలేక నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యయత్నంకు పాల్పడిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఆసుపత్రిలోని ఎస్కార్ట్ సెక్యూరిటీలో విధులు నిర్వహిస్తున్న పద్మావతి అనే మహిళను సెక్యూరిటీ అధికారులు ఫిరోజ్, మురళి, మరో ఇద్దరు సూపర్‌వైజర్లు నిత్యం డ్యూటీలు వేస్తూ వేధిస్తున్నారని, ఒక్కరోజు కూడా సెలవుల ఇవ్వకుండా విధులకు హాజరుకాకపోతే తొలగిస్తామని బెదిరింపులకు గురిచేస్తున్నారు. దీంతో పద్మావతి తన ఇంట్లో నిద్రమాత్రలు మింగింది. దీన్ని గమనించిన బంధువులు చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

# మైనర్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** కర్నూలు పట్టణ పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి కర్నూలు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు కర్నూలు ట్రాఫిక్ డీఎస్పీ నాగభూషణం ఉత్తర్వులతో మంగళవారం ట్రాఫిక్ సీఐ గౌతమి నగరంలోని ముఖ్యమైన ప్రదేశాల్లో మైనర్ డ్రైవింగ్‌లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నగరంలోని రాజ్‌విహార్, గాయత్రి ఎస్టేట్, సీ క్యాంపు సర్కిల్, రైల్వేస్టేషన్ రోడ్డు సర్కిల్ సెంటర్లలో డ్రైవ్ నిర్వహించారు. 12మంది మైనర్లను పట్టుకున్నారు.

# మట్కా బీటర్ అరెస్టు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** నగర శివారులోకి వార్త కార్యాలయం వెనుక భాగంలో మట్కా నిర్వహిస్తున్న శాంతరాజును మంగళవారం అరెస్టు చేసినట్లు 3వ పట్టణ పోలీసుస్టేషన్ సీఐ మురళీధర్‌రెడ్డి తెలిపారు. తమకు వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి మట్కా నిర్వహిస్తున్న శాంతరాజును అరెస్టు చేశామన్నారు. అతని వద్ద నుంచి రూ.45వేల నగదు, మట్కా చీటిలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# ఎస్.ఆర్.బీ.సీ కాల్వలో పడి వ్యక్తి మృతి


మృతి చెందిన చాకలి మధు

**బనగానపల్లెరూరల్,న్యూస్ః**

ఎస్.ఆర్.బి.సీ కాల్వలోపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన బనగానపల్లె మండల పరిధిలోని నందవరం గ్రామంలో చోటుచేసుకుంది. నందవరం గ్రామానికి చెందిన చాకలి మధు ప్రమాదవశాత్తు ఎస్.ఆర్.బి.సీ కెనాల్‌లో పడి మృతి చెందాడు. విషయం తెలుసు కున్న నందివర్గం పోలీసులు ఘటనస్థలానికి చేరుకొని మృతదేహాన్ని పంచనామ నిమిత్తం బనగా నపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## బైక్‌ను ఢీకొన్న ఆర్టీసి బస్సు..భార్యభర్తలకు తీవ్ర రక్తగాయాలు


ప్రమాదంలో గాయపడిన భార్యభర్తలు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** ఆర్టీసి బస్సు ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న సంఘటనలో బైక్‌పై ప్రయాణిస్తున్న భార్యభర్తలకు తీవ్ర రక్తగాయాలైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే వెల్దుర్తి పట్టణానికి చెందిన వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయితీలో వాటర్ వర్కర్‌గా పనిచేస్తున్న హరిజన తాయప్ప, భార్య లావణ్యకు ఆరోగ్యం సరిగ్గా లేకపోవడంతో ఏపి21ఏఏ0913 నెంబర్‌గల బైక్‌పై కర్నూలు ఆసుపత్రికి వెళ్తుండగా, అల్లుగుండు, ఎర్రకత్వ మార్గమధ్యలో ఆర్టీసి బస్సు బైక్‌ను ఢీ కొనడంతో భార్యభర్తలకు తీవ్ర గాయాలైయ్యాయి. గాయాలైన భార్యభర్తలిద్దర్నీ మెరుగైన వైద్యం కోసం 108 అంబులెన్స్‌లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# గడ్డివాము దగ్ధం - రూ.50వేలు ఆస్తినష్టం

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని అట్టేకల్ గ్రామంలో హరిజన పరిశప్పకు సంబంధించి గడ్డివామి దగ్ధమైంది. ఈ ప్రమా దంలో రూ.50 వేలు ఆస్తినష్టం వాటిల్లింది. ఎవరు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారని బాధిత రైతు పరిశప్ప వాపోయాడు. పత్తికొండకు చెందిన అగ్నిమాపక వాహనం మంటలను అదుపు చేయడంతోపాటు సమీపంలో ఉన్న గడ్డివాములకు దగ్ధం కాకున్నట్లు చర్యలు తీసుకున్నారు.**రైతును ఆదుకోవాలి :** మా గ్రామానికి రైతు పరిశప్ప గడ్డివామిదగ్ధం కావడంతో ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామసర్పంచు లతాశ్రీ, శివకుమార్, ఎమ్మార్పిఎస్ నాయకులు రామాంజనేయులు, సుంకన్న మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



## టిడ్కో గృహాలను పరిశీలించిన ఎమ్మెల్యే గంగుల


టిడ్కో గృహాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణ శివారులోనీ ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న టిడ్కో గృహాలను శాసనసభ్యులు గంగుల నాని మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, ఏఈ సురేంద్రారెడ్డి కి పలు సూచనలు ఇచ్చారు. గృహాల లోపలికి వెళ్లి ఏర్పాటు చేసిన వాటిని పరిశీలించారు. ఈనెల 17న టిడ్కో గృహాలను ప్రారంభించేందుకు అని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంకా పూర్తికాని మౌలిక వసతులు వెంటనే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

## ఘనంగా వై. రుద్రగౌడ్ జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న రుద్రగౌడ్

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ వై. రుద్రగౌడ్ జన్మదిన వేడుకలు మంగళవారం పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆయన నివాసంలో సందడి వాతావరణంలో పార్టీ నాయకులు, అభిమానులు, వ్యాపారాస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్ని భారీ పూల మాలలతో, శాలువాలు కప్పి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వై. రుద్రగౌడ్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో రాజకీయంలో ఉన్నత స్థానంలో నిలవాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యేగా రుద్రగౌడ్ కు అవకాశం ఇస్తే గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే రక్తదాన శిబిరన్ని ఏర్పాటు చేసి, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రేడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు గౌడప్ప గౌడ్, నవీన్ కుమార్ గౌడ్, కుమార్ గౌడ్, పురోషోత్తం గౌడ్, ఇక్బాల్, బీ. ఎన్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తూనీకల కొలతల శాఖ అధికారుల తనిఖీలు..!


తనిఖీలు చేస్తున్న అధికారులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని తూనికలు కొలతల శాఖ అధికారుల పలు దుకాణంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పట్టణంలో ఉన్న గోల్డెన్ బేకరీలో అధికారుల తనిఖీలు చేయగా అందులో కేకు అమ్మకాల్లో తుకాలతో ప్రజలను మోసం చేస్తునట్టు వారు గుర్తించారు. ప్రజలకు బేకరీ నిర్వాహకులు అమ్మే కేజీ కేకు 1000 గ్రాములు ఉండాలంటే ఆ కేకు కేవలం బరువు కేవలం 830 గ్రాములు మాత్రం ఉండటాన్ని అధికారులు గుర్తించారు. ఇలా తూకాల్లో అవకతవకలకు పాల్పడుతున్న ఆ బేకరీ పై కేసు నమోదు చేసినట్టు లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలా బేకరీల్లో కేకు లు కొనేటప్పుడు ప్రతి ఒక్కరు ఎన్ని కేజీల కేకు కొంటున్నాం ఆ కేకు బరువు అక్కడే చూసి కొనాలని, ఇలా ఎక్కడైనా తూకాల్లో మోసం చేస్తుంటే తమ దృష్టికి తీసుకొని వస్తే వారిపై చర్యలు చేపడతామని ఆయన తెలిపారు.

## క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు.. హెచ్ఎం లక్ష్మినారాయణ


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న దృశ్యం

**కర్నూలుస్పోర్ట్స్, మేజర్‌న్యూస్**

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని హెచ్ఎం లక్ష్మినారాయణ అన్నారు. జిల్లా ఎస్‌జీఎఫ్ ఆద్వర్యంలో మంగళవారం నిర్వహించిన క్రీడా పోటీలకు పాఠశాల విద్యార్థుల నుంచి అనూహ్య స్పందన లభించింది. 120మంది బాల,బాలికలు హాజరై తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి వివిధ క్రీడా పోటీల్లో ఎంపికయ్యారు. స్థానిక బిక్యాంపు బాలికల ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన ఎంపిక పోటీల కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఆ పాఠశాల హెచ్ఎం లక్ష్మినారాయణ, జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి లక్ష్మయ్య, రాష్ట్ర రగ్బీ సంఘం కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా వ్యాయామవిద్య ఉపాధ్యాయులు సంఘ ముఖ్య కార్యదర్శి వెంకటేశ్వర్లు, నేమకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం సోమలింగం హాజర య్యారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ రగ్బీ, నెట్‌బాల్, బాస్కెట్‌బాల్,ఆర్చరీ, సైక్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, క్రీడాంశాల జిల్లా జట్లను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతయ వ్యాయామ ఉపాధ్యాయుడు చిట్టిబాబు, ఆర్చరీ సంఘం కార్యదర్శి నాగరత్నమయ్య, వంశీక్రిష్ణ, లక్ష్మయ్య, శేఖర్, బాష పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో పేదలకు మెరుగైన వైద్యం.. ఎమ్మెల్యే ఆర్థర్



**పాములపాడు ,మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నందికొట్కూరు శాసనసభ్యులు తోగురు ఆర్థర్ అన్నారు. ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. మంగళవారంభానుముక్కల గ్రామంలోఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే తోగురు ఆర్థర్ ప్రారంభించారు. అనంతరం వైద్య శిబిరానిపరిశీలించి, వైద్య సేవల గురించి వివరాలు అడిగితెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామాలకే స్పెషలిస్ట్ వైద్యులు తరలివచ్చి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం రాష్ట్రంలో మునుపేన్నడూ చూడలేదని చెప్పారు . వ్యాధిగ్రస్తులని గుర్తించి వారికి శిబిరాలలో గుండె సంబంధిత పరీక్షలు, బీపి, షుగర్, థైరాయిడ్, కంటి పరీక్షలు ఇతర జనరల్ చెకప్‌లు చేసి వైద్య చికిత్స అందిస్తున్నారని చెప్పారు. ఇంకా మెరుగైన వైద్యం అవసరమనుకుంటే ఆరోగ్య శ్రీ పథకం ద్వారా కార్పొరేట్ హాస్పిటల్ కి రెఫర్ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రత్నరాధిక, ఎంపీడీవో గోపికృష్ణ, వైద్యురాలు గులాబ్‌షా, ఏపిఎం అనురాధ, ఎంఈఓ బాలాజీ నాయక్, వైస్ ఎంపీపీ బండ్లమూరి వెంకటేశ్వర్లు,వేంపెంట, సర్పంచ్ మాణిక్యమ్మ,నాయకులు, బాలిశ్వర్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, జబ్బర్ , రఘురామిరెడ్డి, భీమ శేఖర్ , కోఆపేడ్ నెంబర్ ముర్తుజా అలీ , రాజన్న ,మాలిక్ ,తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రజాగ్రహానికి గురికాక తప్పదు..ధర్మారం మన్నె సుబ్బారెడ్డి


దీక్షలో మాట్లాడుతున్న ధర్మారం మన్నె సుబ్బారెడ్డి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** న్యాయంపై అన్యాయం ఎన్నటికీ గెలవదు, చంద్రబాబుపై నమోదు చేసిన అక్రమ కేసుల సంకేళ్ళు తెంచుకొని నిప్పుకణంలా, మచ్చలేని నాయకుడిలా బయటకు వస్తారని, రాబోయే రోజుల లో వైసిపి ప్రజాగ్రహానికి గురికాకతప్పదని డోన్ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ధర్మారం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. చంద్రబాబునాయుడి అరెస్ట్‌కు నిరసనగా చేపట్టిన నిరసన దీక్షలు మంగళవారం నాటికి 28వ రోజుకు చేరుకున్నాయి. నిరసనకు ప్యాపిలి మండలం, పెద్దపూదిళ్ళ గ్రామానికి చెందిన టిడిపి నాయకులు దీక్షలో కూర్చున్నారు. అనంతరం దీక్షలో కూర్చున్న వారికి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణలు సంఘీబావం తెలిపారు. దీక్షలో కూర్చున్న వారిలో పెద్దపూదిళ్ళ టిడిపి నాయకులు గద్దం ప్రసాద్‌రెడ్డి, హోసూరి రంగారెడ్డి, ప్యాపిలి మండల టిడిపి ఉపాధ్యక్షుడు వి.కాంతారెడ్డి, రామాంజినేయులుచౌదరి, గుంతకంటి వెంకటేష్, జి.కృష్ణన్న, గద్దం రామలింగేశ్వరరెడ్డి, సుంకన్న, రామాంజినేయులు, తలారి సుంకన్న, ఓబులేసు, మునికృష్ణ, గ్రామ కార్యకర్తలు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో డోన్ మండల టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులుయాదవ్, ప్యాపిలి మండల అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, చంద్రపల్లె లచ్చి, న్యాయవాది అరుణ్, అబ్బిరెడ్డిపల్లె గోవిందు, మిద్దపల్లె గోవిందు, గోవిందరెడ్డి, ఉంగరాని గుండ్ల మద్దయ్య, గార్లదిన్నె సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి నిర్దోషిగా బయటికి రావాలని ప్రార్థనలు


ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు మీద పెట్టిన అక్రమ కేసుల్ని నిరసిస్తూ అలాగే మన చంద్రబాబు నిర్దోషి గా బయటకు రావాలని కోరుతూ మంగళవారంనాడు బేతనీయ క్రైస్తవ చర్చి యందు మన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు ఫాస్టర్‌తో కలిసి ప్రార్థనలు నిర్వహించడమైనది. చేయని తప్పుకు శిక్ష నుండి ఉపశమనం కల్పించి న్యాయాన్ని కాపాడే ఓ దేవుడా మా నాయకుడ్ని జైల్లో నుండి విముక్తి కల్పించే రక్షకుడవు నువ్వే అని యేసు ప్రభువును ప్రార్థించాము సదరు ప్రార్థనలో ఎం.వి శివరామిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మందా విజయ్ కుమార్, టైలర్ రాముడు, అంజి, పోతుల శేఖర్, అహ్మద్, రామకృష్ణ యాదవ్, మందా వెంకటేష్, ఆఫీస్ గోపాల్ , నారాయణ, చిన్న వెంకటేష్, నాగేష్ , ఈశ్వర్, రాజు, సుబ్బరాయుడు మరియు మహిళా కార్యకర్తలు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదలకు అడ్డుపడుతున్న అవినీతి శక్తులు..

### 30వ రోజుకు చేరుకున్న రిలే దీక్షలు..


చర్చిలో ప్రార్థనలు చేస్తున్న తెదేపా నాయకులు

**ఆలూరు,మేజర్ న్యూస్ః** తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడిని విడుదల చేయడానికి న్యాయస్థానం సానుకూలంగా ఉన్నా కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డుకుంటున్నాయని తెదేపా ఎస్సీ సెల్ నాయకులు చిన్న హ్యాట శేషగిరి, నరసప్పలు అన్నారు. మంగళవారం ఆలూరులో స్థానిక చర్చిలో చంద్రబాబు విడుదల కావాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు కోసం 30 రోజులుగా రిలే దీక్షలు శాంతియుతంగా చేపడుతున్నామని కేసులో ఎటువంటి ఆధారాలు లేకున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల కనుసన్నల్లో తీర్పులు నడుస్తున్నట్లు కనబడుతున్నాయని న్యాయ స్థానాలు తీర్పుపై కాలయాపన చేస్తున్నాయని ఇరువురి వాదనలు వినడానికి నెల రోజులు సమయం పట్టిందని అన్నారు. కేవలం చంద్రబాబుపై కక్ష్యపూరితంగా కేసులో ఇరికించారని అన్నారుర. కార్యక్రమంలో తెదే పా రైతు సంఘం నాయకులు నారాయణరెడ్డి, రఘురెడ్డి,అశోక్ యాదవ్,భాస్కర్, నాగరాజు,రాము యాదవ్,దేవేంద్ర,బాలరాజు, మసాల జగన్,విష్ణు,పరమారెడ్డి, కేదార్ నాథ్ రెడ్డి,ముద్దరంగయ్య,కుమార్, రామాంజినేయులు,శేఖర్, హరిబాబు, సవారి,రాముడు,సర్పంచ్ సుధాకర్, సోమశేఖర్,కొమ్ము రామాంజి,వెంకటేష్‌లు పాల్గొన్నారు.

## నాణ్యత లోపించకుండా పనులు చేయండి..జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కాటం ప్రకాష్



**పాములపాడు, మేజర్ న్యూస్ :** గ్రంథాలయ భవన నిర్మాణ పనులను నాణ్యతతో త్వరగతిన పూర్తిచేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి కాటం ప్రకాష్ ఆదేశించారు మంగళవారం మండల కేంద్రంలో 16 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న నూతన భవన గ్రంథాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించారు పనుల నాణ్యత విషయంలో రాజీ పడవద్దు అన్నారు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ నాగన్నను ఆయన ఆదేశించారు. అంతకుముందు గ్రంథాలయం లోని రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# 2.0 వర్షన్ ద్వారా త్వరితగతిన రిజిస్ట్రేషన్

**తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు ..సబ్ రిజిస్ట్రార్**



మాట్లాడుతున్న సబ్ రిజిస్ట్రార్

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖలో 2.0వర్షన్ నూతన విధానం ద్వారా త్వరితగతిన రిజిస్ట్రేషన్ తోపాటు ఎక్కడి నుండైనా క్రయ విక్రయాలకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆళ్లగడ్డ సబ్ రిజిస్టర్ అబ్దుల్ సత్తార్ అన్నారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ కమిషనర్ మరియు ఐజి రామకృష్ణ ఆధ్వర్యంలో డిఐజి రవీంద్రనాథ్ మంచి ఫలితాలు వచ్చే విధంగా ఈ వర్షన్ ను తయారు చేయడం జరిగిందన్నారు. ప్రజలు ఆన్లైన్ విధానం ద్వారా రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తుచేసుకోవచ్చన్నారు. ఇతరుల మీద ఆధార పడాల్సిన అవసరం లేదన్నారు. దరఖాస్తుదారుని ఆధార్ కార్డుతో లింకు చేయబడిన ఫోన్కు ఓటిపి రావడం ద్వారా రిజిస్ట్రేషన్ పూర్తవుతుందన్నారు. ఈవిధానం ద్వారా ఎలాంటి తప్పులు జరగవని తప్పుడు డాక్యుమెంట్లు కూడా రావన్నారు. రిజిస్ట్రేషన్ అయిన డాక్యుమెంట్లను రెండు లేక మూడు ఇంటిని తీసుకోవచ్చని దరఖాసుదారిని ఫోటో ఐడి కార్డుతో సహాడాక్యుమెంట్ ఆన్లైన్లో రావడం జరుగుతుందన్నారు. సబ్ రిజిస్ట్రార్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇన్స్పెక్టర్ జనరల్ రామకృష్ణ చక్కగా డిజైన్ చేయడం జరిగిందన్నారు. ఈ విధానం ద్వారా సబ్ రిజిస్టర్ల విలువ తగ్గుతుందని అన్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని ఆయన ప్రజలకు సూచించారు. ఈ విధానం ద్వారా దళారులపై ఆధార పడాల్సిన పని లేదన్నారు. వార్డు సచివాలయం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని ప్రభుత్వం జీవో జారీ చేయడం జరిగిందని దీనివల్ల వార్డు సెక్రటరీల విలువ పెరుగుతుందని, సబ్ రిజిస్ట్రార్ ల విలువలు తగ్గుతాయన్న వదంతులు వస్తున్నాయని వాటిని నమ్మవద్దన్నారు.మా శాఖ అధికారులైన ఐజి, డిఐజీలు సబ్ రిజిస్ట్రార్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలనే ఈ విధానాన్ని తీసుకొని రావడం జరిగిందన్నారు. ఈ విధానం ద్వారా దస్తావేజు లేఖరులకు ఎలాంటి సంబంధం లేదన్నారు.

# పేదల ఆరోగ్యానికి భరోసా..జగనన్న ఆరోగ్య సురక్ష



వైద్య చికిత్సలను పరిశీలిస్తున్న అధికారులు,ప్రజా ప్రతినిధులు

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** ప్రతి పేదవాడికి సంపూర్ణ ఆరోగ్యం అందించడమే ముఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష యొక్క ముఖ్య ఉద్దేశమని సర్పంచ్ మౌలి భాష,ఎంపిపి వీరభద్రుడు, ఎంపీటీసీ లక్ష్మిరెడ్డిలు తెలిపారు. మంగళవారం మండలంలోని చిన్న వంగలి గ్రామంలోని జిల్లా పరిషత్ పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్యశిభిరంను వారు ప్రారంభించారు. తహశీల్దార్ సుభద్రమ్మ , ఎంపీడీవో మహబూబ్‌దౌలా మండల విస్తరణ అధి కారి ఎస్ ఎస్ ఎస్ సుదర్శన్‌రావు పర్యవేక్ష ణలోజగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. చిన్న వంగలి సచివాలయ పరధిలోని గ్రామ ప్రజలకు ప్రత్యేక వైద్యాధికారులు చంద్రశేఖర్ రెడ్డి,ఈయన్‌టి, రాజ్యలక్ష్మి అనిస్తీసియా, స్థానిక వైద్యాధికారులు ఇమ్రాన్, తస్లీమా సుల్తానాలు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.350 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, 155 మంది పురు షులు, 195 మంది స్త్రీలకు వైద్య సేవలు అందించారు. 38 మంది చిన్నపిల్లలకు, ఆరు మందికి గర్భవతులకు బాలింతలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. 260వివిధ పరీక్షలు నిర్వహి ంచారు. వైద్య పరీక్షలు అలాగే90 కంటి పరీక్షలు చేసి23 వివిధ రకాల ఆస్పత్రులకు, మెరుగైన చికిత్స నిమిత్తం తరలించారు. 15, వైద్య సేవలు అవసరమని వారు తెలి పారు. ఈ కార్యక్రమంలో జేసిఎస్ జిల్లా అధ్యక్షుడు,రాష్ట్ర వైసీపీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బాబులాల్,వైసిపి మండల కన్వీ నర్ కుమార్ రెడ్డి,జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, ఎంఈఓ న్యాంతుల్లా,పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర్లు ఐసిడిఎస్ సూపర్వైజ ర్ హర్షిదా బేగం,సిహెచ్ఓ రమణమ్మ హెల్త్ఎడ్యుకేటర్ వెంకటమ్మ ,ఎంపిహెచ్ఓలు వెంకటేశ్వర్లు, మనోహర్,లింగారెడ్డి, వైసి పి నాయకులు మాజీ జడ్పిటిసి రామ గురు విరెడ్డి, ఉపసర్పంచ్ రవిశంకర్ రెడ్డి, సచివా లయాల కన్వీనర్ వెంకటరామిరెడ్డి, మల్లేశ్వర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, చిన్న లక్ష్మిరెడ్డి, చంద్ర ఓబుల రెడ్డి, లక్ష్మీకాంత రెడ్డి, కేశవరెడ్డి, శ్రీని వాసరెడ్డి వైద్య,ఆరోగ్య సిబ్బంది, నహీదా భాను,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ అంత అవినీతిపరుడు దేశంలో మరొకరు లేరు..

**గోనెగండ్ల ,మేజర్ న్యూస్ :** ఏపీ సీఎం జగన్ అంత అవినీతి చక్రవర్తి దేశంలో మరొకరు లేరని మాజీ ఎంపీపీ గాజులదిన్నె హనుమంతు, టీడీపీమండల ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య నాయుడు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గాజులదిన్నె గ్రామంలో టీడీపీ నాయకులు బాబుతో మేము సైతం కార్యక్రమం నిర్వహించారు. అందులో బాగంగా గ్రామంలోని పలు వీధుల్లో పర్యటించి ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబునాయుడి అక్రమ ఆరెస్టు గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయానికి నిలవెత్తు రూపమైన చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని రాష్ట్రాన్ని రావణకాష్టం వైసీపీ నాయకులు మార్చివేశారని అన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాధాలు చేశారు. ఆ క్రమంగా చంద్రబాబును జైల్లో పెట్టినంత మాత్రనా నిజం నిప్పులాంటిదని ఎప్పుడైన బయటకు రాక తప్పదని కడిగిన ముత్యంలా మెరుస్తు చంద్రబాబు నాయుడు భయటకు వసాదని వారన్నారు. చంద్రబాబు విడుదల అయ్యేవరకు పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. టీడీపీ నాయకులు ప్రభాకర్, చంద్ర, యాకోబు, మనోహర్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



గాజులదిన్నెలో చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి వివరిస్తున్న టీడీపీ నాయకులు

# నేటితరం యువకులు ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** నేటి యువతరం మన సనాతన ధర్మాన్ని ఆచరిస్తూ, ఆధ్యాత్మికతను అలవర్చుకొని, ఆలయాలను సందర్శించాలని విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ నాయకులు తిమ్మయ్య, హరిసింహనాయుడులు పేర్కొన్నారు. విశ్వహింధూ పరిషత్ ఏర్పాటు చేసి 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శౌర్య జాగరణ యాత్ర పేరుతో భారతదేశంలోని యువతరాన్ని జాగృతం చేస్తూ, వారు ఎటువంటి వ్యసనాలకు, మత్తుపదార్థాలకు బానిసలు కాకుండా దేశ భవిష్యత్తుకు, దేశం కోసం ప్రేమ పెంచుకొని దేశాభివృద్ధికి పాటుపడేలా యుతరాన్ని జాగృతి చేయడానికి ఈ యాత్రను మంగళవారం ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈ యాత్ర భారతదేశం మొత్తం కొనసాగుతుందని, యువకులు తమ గ్రామాలను అభివృద్ధి చేసుకోవడానికి ఎంతో తోడ్పడుతుందన్నారు. అనంతరం యాత్రలో పాల్గొన్న భక్తులకు పట్టణ సమీపంలోని జర్నలిస్టు కాలనీలో వెలసిన శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ నిర్వహకులు అన్నదానం ఏర్పాటు చేశారు. విశ్వహిందూపరిషత్, బజరంగ్‌దళ్ నాయకులు ఈశ్వర్, ఐరన్‌షాప్ రాము, శాంతి, శ్రీరామ భక్తులు, మహిళలు పాల్గొన్నారు.



యాత్రను ప్రారంభిస్తున్న విశ్వహిందూపరిషత్, బజరంగ్‌దళ్ నాయకులు

# శ్రీ చౌడేశ్వరీదేవికి ప్రత్యేక పూజలు



నందవరం ఆలయంలో టీడీపీ బృందం

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** నారా చంద్రబా బునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ చంద్రబాబునాయుడు విడుదల కావాలని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ ఆధ్వర్యంలో నందవరం శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారికి పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా దేవస్థానం గాలిగోపురం ముందర ఉన్న ప్రతి మెట్టుకు పూజ చేశారు. అనంతరం ఆలయ అర్చకులు బీసీ ఇందిరమ్మను శాల్వతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నందవరం ఆలయం మాజీ ఛైర్మెన్ పి.వి కుమార్ రెడ్డి, పాతపాడు సర్పంచ్ మహేశ్వర రెడ్డి, అంబాల రామకృష్ణా రెడ్డి, వెంగన్న, మద న భూపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఐ.వి పక్కీరారెడ్డి, కాట్రెడ్డి రాజశేఖర రెడ్డి, తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు విడుదల కావాలని ప్రత్యేక పూజలు



ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తూ కాతా రమేష్‌రెడ్డి

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టకు అయినందుకు గాను త్వరగా విడుదల కావాలని భగవంతుని కరుణ కటాక్షాలు ఆయనపై ఉండాలని టీడీపీ మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు విడుదల చేయాలని దేవున్ని కోరుకుంటూ అతనికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాతా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు అరెస్ట్ కక్ష పూరితమైందని మండి పడ్డారు. తెదేపాకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే అధికార పార్టీ నాయకులు అక్రమ అరెస్ట్ చేయిస్తున్నారన్నారు. కాతా హరి సర్వోత్తమరెడ్డి, దేవనూరు మాజీ సర్పంచ్ నాగేంద్ర, కృష్ణారెడ్డి, కాతా సమర సింహారెడ్డి, కాతా వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసులు, తదితర టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆన్ లైన్ పోటీలలో ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



ఎజజ౦౦

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** జాతీయ స్థాయిలో జరిగిన యూనివర్సల్ కాన్సెప్ట్ ఆఫ్ మెంటల్ అర్థమేటిక్ సిస్టం అబా కస్ ఆన్ లైన్ పోటీలలో పట్టణంలోని ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ పోటీలలో అద్భుత ప్రతిభ చూపి పతకాలు సాధించారు.ఈ పోటీల్లో నాల్గవ రన్నర్‌గా హెచ్. సాత్విక్ రెడ్డి (రెం డవ), రాష్ట్ర స్థాయిలో ట్రోఫీ అవార్డ్ విజేతగా వై.రుత్వీక్ (రెండవ), మెరిట్ అవార్డ్ విజేతలుగా హర్ష వర్ధన్ (రెండవ), నిత్యశ్రీ (మూడవ) స్థానాలు పొందారు. అలాగే అబాకస్ పోటీల్లో జాతీయస్థాయిలో వ్యాసరచన పోటీల నందు గోల్డ్ జోన్‌లో కాత్యాయని రెడ్డి, సిల్వర్ జోన్‌లో సాత్విక్ రెడ్డి అవార్డ్‌ను సాధించారు.పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఎల్ కె ఆర్ ఇంటర్నేషన ల్ స్కూల్ పాఠశాల ప్రిన్సిపల్ సనత్ కుమార్ ఏవో బాబి వైస్ ప్రిన్సిపల్ నిర్మల అభినందించారు.

# శేక్షావలితాతను దర్శించుకున్న పత్తికొండ డిఎస్పీ

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలం ఎల్లార్తి గ్రామంలో పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి మంగళవారం సందర్శించారు. బుధవారం నుండి మూడు రోజుల పాటు జరగనున్న హజరత్ శేక్షావలి,హజరత్ షాషావలి తాతల ఉరసు ఉత్సవాలను ప్రశాతంగా జరిగేందుకు చర్యలు చేపట్టనున్నారు.ఉరసు ఉత్సవాలకు బంధోస్తును నిర్వహించి భక్తులకు ఎలాంటి కలగకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆనంతరం తాతలను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా డిఎస్పీకి తాతల చిత్రపటాన్ని అందించారు.కార్యాక్రమంలో దర్గా ఈఓ అబ్దుల్ రెహమాన్,సిఐ వెంకటేశ్వర్లు,ఎస్ఐ శ్రీనివాసులు ,ప్రజాసేవకుడు మల్లికార్జున,ఎస్కే గిరి,లక్ష్మికాంత్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



శేక్షావలితాతను దర్శించుకుంటున్న పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి

# అవుకులో శనగ విత్తనాల పంపిణీ

**అవుకుమేజర్,న్యూస్‌:** మండల కేంద్రమైన అవుకు రైతు భరోసా కేంద్రం – 2 నందు ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి రైతులకు సబ్సిడీ శనగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సబ్సిడీ శనగ విత్తనాలను రైతులు అమ్మకోకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతు భరోసా కేంద్రాల నందు శనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



శనగ విత్తనాలను అందజేస్తున్న దృశ్యం

# కల్లూరు ఏవోపై చర్యలు తీసుకోవాలి

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న కల్లూరు ఏవో శ్రీనివాసరెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు జిల్లా కలెక్టర్ జి.సృజనకు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఏవో శ్రీనివాసరెడ్డి నాలుగేళ్లుగా కల్లూరు వ్యవసాయాధికారి పనిచేస్తూ రాజకీయ అండదండలతో అనేక రకాల అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. ఆయనను తక్షణమే కల్లూరు నుంచి బదిలీ చేసి సమగ్ర విచారణ చేపట్టాలని ఏపీ రైతు సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి రామక్రిష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి క్రిష్ణ, జిల్లా నాయకులు హరిబాబు, వెంకటేశ్వర్లు కోరారు.

# చంద్రబాబు ఆరోగ్యంకై ప్రత్యేక ప్రార్థనలు


ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు స్టాంటన్‌పురం చర్చిలో మంగళవారం టీడీపీ నాయకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టు, ఆరోగ్య విషయంపై రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బాబురాజ్, నాగరాజుయాదవ్, గున్నామార్క్, ఏసన్న, క్రైస్తవ సోదరులు ప్రార్థనలు చేశారు. త్వరలోనే చంద్రబాబు బయటకు వస్తారన్నారు.

# 13న టీడీపీ అత్యవసర సమావేశం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కర్నూలు, నంద్యాల జిల్లా టీడీపీ అత్యవసర సమావేశం జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. ఈ సమావేశానికి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, రెండు పార్లమెంటు నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, 14అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, శాసనమండలి సభ్యులు హాజరవుతున్నట్లు తెలిపారు.

# పేదలందరికీ మెరుగైన వైద్యం


విద్యార్థులకు మందులు పంపిణీ చేసిన దృశ్యం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి పేదలందరికీ మెరుగైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని జేసీఎస్ మండల కన్వీనర్ లోటరీ బాష అన్నారు. మంగళవారం మండలంలోని సోమయాజులపల్లె గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లోటరీ బాష మాట్లాడుతూ సీఎం వైఎస్‌జగన్ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎంను మళ్లీ ప్రజలు ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివనాగప్రసాద్, తహసీల్దార్ శివప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ జయమ్మ, వైసీపీ నాయకులు మదన్, వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి, ఆకుల వెంటరెడ్డి, తిరుపాల్ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల స్థలాలను పరిశీలించిన
# కర్నూలు ఆర్డీవో

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు మండలంలోని జగన్నాథగట్టుపై ఉన్న జర్నలిస్టుల స్థలాలను మంగళవారం కర్నూలు ఆర్డీవో హరిప్రసాద్ పరిశీలించారు.కర్నూలు జిల్లా జర్నలిస్ట్ మ్యూచువల్లి ఐడెడ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ జెన్ సెక్రటరీ మహేష్, సీనియర్ జర్నలిస్ట్ రామస్వామి ఆర్డీవో వెంట ఉండి సమస్యలను తెలిపారు. జర్నలిస్టుల స్థలాలను పరిశీలించారు. నివేదిక తయారు చేసి జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామని ఆర్డీవో తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ శివరాముడు, సర్వేయర్ బృందం ఉంది.



# చంద్రబాబు కోసం ప్రత్యేక పూజలు


శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న టిడిపి నాయకులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అక్రమ కేసుల నుంచి విముక్తి కలగాలని కోరుతూ శ్రీవేంకటేశ్వరస్వామికి టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ ఎదురుగా మాజి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రీలే దీక్షలు చేపట్టిన టిడిపి నాయకులు, కార్యకర్తలు వెంకటేశ్వర స్వామి అలయం చేరుకొని బాబు కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి సైకో పాలన సాగిస్తుందని, రాజకీయ కక్ష్యతోనే బాబుపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టించారని అన్నారు. లేని పోనీ కేసులు పెడుతూ లోకేష్‌ను కూడా జైలుకు పంపాలని కుట్రపన్నుతున్నారని అన్నారు. సైకోజగన్ చేష్టలను ప్రజలు గమనిస్తున్నారని, సంక్షేమం అంటూనే ప్రజల నడ్డివిరస్తున్న జగన్‌కు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని అన్నారు. ఆ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో బాబు త్వరగా విడుదలై రాన్నున్న ఎన్నికల్లో అఖండ మెజార్టీ గెలుపొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శివరామిరెడ్డి, ,శివప్రసాద్ రెడ్డి, వేణుగోపాల్, మైనార్టీ నాయకులు కలిముల్లా, రామ్మూర్తి, షాబుద్దీన్, సతీష్, అబ్దుల్లాపురం బాష, టిడిపి నాయకులు, కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

## రాయలసీమను ఎడారిగా మార్చే
# నల్లచట్టాన్ని ఉపసంహరించుకోవాలి
### – బొజ్జా దశరథరామిరెడ్డి


సభలో మాట్లాడుతున్న బొజ్జా దశరథరామిరెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** కృష్ణా నదీ జలాల వినియోగంపై కేంద్ర ప్రభుత్వం తీసు కుని వచ్చిన నూతన చట్టం అమలైతే రాయల సీమ ఎడాది కాబోతుంద ని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన కొత్త చట్టంవల్ల సీమకు జరిగే అన్యాయాలపై ప్రజలను జాగృతం చేసే కార్యక్రమంలో భాగంగా జిల్లా గోస్పాడు మండల కేంద్రంలో చైతన్య కార్యక్రమ సభ నిర్వహించారు. ఈసభలో ఆయన మాట్లాడుతూ పోలవరం ద్వారా ఆదా అయ్యే మిగులు జలాల్లో 45టీఎంసీల నీరు రాయలసీమకు చట్టబద్ధంగా కేటాయించాలని సాగునీటి సాధన సమితి గత ఏడు సంవత్సరాల నుంచి ప్రభుత్వానికి అనేక కార్య క్రమాల ద్వారా విన్నవించినా గత, ప్రస్తుత ప్రభుత్వాలు పట్టించు కోవడం లేదన్నారు. ఈ జలాలపై ఏమాత్రం హక్కులేని తెలంగాణా రాష్ట్రం ఈ జలాలపై హక్కులు ప్రకటించుకుని పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కేటాయించుకుందని దీనిని అడ్డుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంతర్గతంగా తెలంగాణాకు సహకరించి రాయలసీమకు తీరని ద్రోహం చేశారన్నారు. నదీజలాల వివాదాల పరిష్కారాల కోసం చట్టాలే ఏర్పాటు చేసిన పాలకులే తమ రాజకీయ స్వార్థం కోసం ఆ చట్టాలను ఉల్లంఘించడం ప్రజాస్వామ్యాన్ని హరించివేయడమేనని ఆయన విమర్శించారు. రాయలసీమకు తీరని అన్యాయం చేసే నల్లచట్టం రద్దు కొరకు ఏపీ ముఖ్యమంత్రి స్వయంగా పీఎంతో దైత్యం చేసి ఈ చట్టాన్ని రద్దు పరిచేలాగా వత్తిడి తేవాలాన్నారు. మన హక్కులను హరింపచేసే సాలకుల విధానాలపై ప్రజలు కూడా చైతన్యవంతం అయి ఆయా రాజకీయ పార్టీల నాయకుల మీద ఒత్తిడి తేవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో వైయస్‌రెడ్డి, ఉప్పలపాటి బాలీశ్వరరెడ్డి, వుశేని, మహిపాల్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# పాఠశాలలో మంచినీటి కోసం బోరు మంజూరు


బోరు పాయింట్‌ను చూపుతున్న జడ్పిటిసి ఏరూరు శేఖర్

**ఆలూరు,మేజర్ న్యూస్ః** ఆలూరు పట్టణంలోని మెయిన్ స్కూల్‌లో ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు,ఊర్దూ పాఠశాల విద్యార్థులకు తాగునీటి అవసరాల కోసం మంచినీటి బోరును ఏర్పాటు చేస్తున్నామని అందుకోసం బోర్ పాయింట్‌ను గుర్తించామని ఆలూరు జడ్పిటిసి ఏరూరు శేఖర్ అన్నారు. మంగళవారం ఆలూరులో మెయిన్ స్కూల్‌లో వారు బోరు పాయిం ట్‌పై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సావిత్రమ్మ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్‌జగనన్న నాడు నేడు పథ కంలో భాగంగా పాఠశాలకు అదనపు హంగులుతో నూతన గదులు ఏర్పాటు చేస్తున్నామని విద్యార్థులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు పరిష్కారం చూపడానికి బోరును ఏర్పాటు చేస్తున్నామని జడ్పిటిసిఏరూరు శేఖర్ అన్నారు.మరో రెండు రోజుల్లో బోరు వేయించి మంచినీటి సమస్య తీరుస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు వైస్ ఎంపిపి శ్రీధర్, పొట్టిశేఖర్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దసరాకు 150 ప్రత్యేక బస్సులు

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** దసరా పండుగకు 150 ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని ప్రజా రవాణా అధికారి టివి.వెంకటరామం తెలిపారు. ఈనెల 18వతేదీ నంచి 23వరకు కర్నూలు నుంచి హైదరాబాద్, బెంగుళూరు, విజయవాడ, చెన్నైకు 86బస్సులు నడుపుతున్నామన్నారు. ఈనెల 24వతేదీ నుంచి 29 వరకు 64బస్సులు నడుపుతున్నామన్నారు. కర్నూలు నుంచి తిరుపతి, చెన్నై, హైదరాబాద్, బెంగుళూరుకు ఈ సర్వీసులు నడుస్తాయన్నారు. ప్రయాణీకులు రానుపోను ఛార్జీలను రిజర్వేషన్ చేసుకుంటే 10శాతం రాయితీ ఇస్తామన్నారు.


శ్రీకాళికాంబ చంద్రశేఖర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు

## శివయ్యా...
# బాబును కాపాడవయ్యా

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** శివయ్యా బాబును కాపాడవయ్యా అంటూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పట్టణంలోని శ్రీకాళికాంబ చంద్రశేఖరస్వామి ఆలయంలో శ్రీచంద్రశేఖరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం నారా చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ బాబును త్వరగా విడుదల కావాలని కోరుతూ స్వామికి తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు, కౌన్సిలర్ నాగార్జున, తదితరులు పాల్గొని వేడుకున్నారు. మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు దేవాలయంలో ప్రత్యేక పూజాదికాలు చేశారు.

# మతసామరస్యానికి ప్రతీక ఎల్లార్తి దర్గాలు

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలం ఎల్లార్తి గ్రామంలో కొలువైన గురుశిష్యులు హజరత్ షాషవలి, హజరత్ శేక్షావలి తాతల దర్గాలు మతసామరస్యానికి ప్రతీకగా నిలిచాయి.ఆంధ్రాప్రదేశ్ వక్ఫ్‌బోర్డు శాఖా ఆధ్వర్యంలో 361వ తాతల ఉరసు ఉత్సవాలు బుధవారం నుండి శుక్రవారం వరకు మూడు రోజుల పాటు ఆత్యంత వైభవంగా జరగనున్నాయి. ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశారు.బుధవారం గంధం, గురవారం ఉరసు, శుక్రవారం జియారత్ కార్యాక్రమాలు జరుగుతాయి.ఉరసు ఉత్సవాలకు భక్తులు మండలం నుండి కాకుండా, ఆంధ్రా, తెలంగాణ, కర్ణాటక, మహరాష్ట ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హజరై తాతలకు ప్రత్యేకంగా ఫాతేహాల్ నిర్వహించి భక్తి శ్రద్దలతో పూజిస్తారు. ఉరసు ఉత్సవాల్లో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బంధోస్తును నిర్వహిస్తారు.


షాషావలి తాత దర్గా

★ నేటి నుండి గురుశిష్యులు హజరత్ షాషావలి, హజరత్ శేక్షావలి తాతల 361వ ఉరసు ఉత్సవాలు
★ ఉత్సవాలకు హాజరుకానున్న అశేష భక్తజనం

**తాతల చరిత్ర..**

గురువు హజరత్ షాషవలితాత,శిష్యుడు హజరత్ శేక్షావలి తాతలు 361 వ సంవత్సరాల క్రితం హరబ్ దేశం నుండి దేశ సంచారం చేస్తూ కర్ణాటక గుల్బర్గా,బీదర్,రాయచూరు ప్రాంతాలలో మతప్రచారం చేస్తూ ఆదోని పట్టాణానికి చేరుకుని అక్కడ జామీయ మసీదు నిర్మాణానికి తమ వంతగా కృషి చేశారని ప్రతీది.అక్కడ నుండి ఎల్లార్తి గ్రామానికి చేరుకుని గ్రామం వెనక భాగంలో కొలువుదీరారని గ్రామ పెద్దలు చెప్పారు.అప్పడి నుండి గ్రామాన్ని,ప్రజల్ని ఎల్లా వేళాలా కాపాడుతూ భక్తుల పాలిట ఇలవేల్పుగా వర్ధిల్లుతున్నారు. ప్రతి ఏటా తాతల ఉరసు ఉత్సవాలు ఆనవాయితీగా జరగుతున్నాయి.


హజరత్ శేక్షావలి తాత

# భాజపా, వైకాపా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు



**ఎమ్మిగనూరుప్రతినిధి, మేజర్‌న్యూస్ :**జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బి వి జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు నందవరం మండలం నాగలదిన్నె తుంగభద్ర నది లో జలదీక్ష చేపట్టి నిరసన తెలిపారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు నాగరాజు గౌడు, గురు రాజా దేశాయ్, ఖాసిం వలి, ముగతి ఈరన్న గౌడ్ లు మాట్లాడుతూ 2024 లో ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించి నెలరోజులుగా జైల్లో పెట్టడం జరిగిందన్నారు.. దీనికి రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తగిన మూల్యాలు చెల్లించుకుంటాయన్నారు. చంద్రబాబు ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి రామకృష్ణా రెడ్డి, పెద్ద తిప్పారెడ్డి చిన్న రాముడు,నాగలదిన్నె ఈరన్న,రామన్న గౌడు నందవరం మండల కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి

### 30వ వార్డులో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ

### మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



30వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న గౌరుచరితరెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ పాణ్యం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. మంగళవారం పాణ్యం నియోజకవర్గం కల్లూరు అర్బన్ 30 వార్డు శరిన్ నగర్,మెయిన్ రోడ్డు కాలని లలో బాబుతో నేను మరియు బాబు ష్యూరిటి,భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం లో భాగంగా కాలని లో ఇంటింటికీ తిరిగి సమస్యలు తెలుసుకుంటూ మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల గురించి మరియు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ గురించి బాబు తో నేను కర పత్రాలను అందజేసి పాణ్యం మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇంచార్జి గౌరు చరిత రెడ్డి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జి జయన్న, రామకృష్ణ,ప్రకాష్,చంద్ర, ఆధం,కే శ్రీనివాస రావు,నరసింహ బాబు, పుల్లయ్య గౌడ్,రామకృష్ణ,జానకి రాముడు, సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ యన్ వి రామకృష్ణ,కల్లూరు మండల అధ్యక్షుడు డి రామాంజనేయులు, మాదేష్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్, అర్బన్ నాయకులు ధనుంజయ, విశ్వం, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేష్ గౌడ్,జిల్లా కార్యదర్శి ,పవన్ కుమార్, సాయి, ఖాజమియ,తదితరులు పాల్గొన్నారు.

# దళిత వృత్తిదారులకు అండ కెవిపిఎస్ జెండా



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** అణగారిన దళిత వృత్తిదారులకు అండ కెవిపిఎస్ జెండా అనే నినాదాన్ని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం సార్థకం చేసిందని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు, కాటికాపరి గుంతలు తీసే బేగరుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ జి కృష్ణ పేర్కొన్నారు. మంగళవారం కేవీపీఎస్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలలో భాగంగా కల్లూరు మండలం తడకనపల్లె గ్రామంలో కెవిపిఎస్ పతాకాన్ని చర్మకార వృత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నల్లగొట్టి చక్రపాణి ఎగరవేశారు. కెవిపిఎస్ కల్లూరు మండల కన్వీనర్ ఎం మదన గోపాల్ అధ్యక్షతన జరిగిన పతాకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కేజీబీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ జి కృష్ణ, ఏపీ సీవీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ చక్రపాణి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దళితులు సామాజిక ఆర్థిక సమస్యలను ఎదుర్కోవడం తోపాటు అంటరానితనాన్ని భరిస్తూ బతుకుతా ఉంటే.. అందులోనే ఉన్న దళిత వృత్తిదారులు మరింత దగాకు గురవుతున్నారన్నారు. 1998లో ఏర్పడ్డ కేవిపిఎస్ దళిత వృత్తిదారుల రక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘాన్ని, చర్మకార వృత్తిదారుల సంఘాన్ని, కాటికాపరి గుంతలు తీసే బేగరుల సంఘాన్ని, స్కావెంజర్స్ కార్మిక హక్కుల పోరాట సంఘాన్ని, తుంబుర కళాకారుల సంఘాన్ని, బసివిని హక్కుల రక్షణ పోరాట సంఘాన్ని ఏర్పాటుచేసి, వృత్తిదారుల బతుకు భద్రత కోసం రాజీలేని పోరాటాలను నిర్వహిస్తోందన్నారు. కాటికాపరులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, డప్పు చర్మకారుల పెన్షన్ 5 వేలకు పెంచాలని, స్కావెంజర్లకు ఎన్ఎస్‌కేఎఫ్‌డిసి పథకాన్ని కొనసాగించాలని, బసవిని వ్యవస్థను రూపుమాపి ఇప్పటికే ఆ రొంపి లో పడి నలుగుతున్న బతుకులకు భద్రత కల్పించాలనే పోరాటాలను వేగవంతం చేయబోతున్నామన్నారు. మేము చేయబోతున్న న్యాయ మైన పోరాటాలకు ప్రజలు సంఘీభావంగా నిలవాలని వారు కోరారు. పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో తడకనపల్లె గ్రామ నాయ కులు చిన్న లక్ష్మన్న, అయ్యన్న, వెలుగుల రాముడు, శ్రీనివాసులు, మహేష్, అక్కమ్మ, చిలకమ్మ, సుమిత్రి, సుకన్య, సరస్వతి, లచ్చుమ్మ, కృష్ణ, అబ్రహం, రాజమణి, రామచంద్రుడు, చిన్న మద్దిలేటి, పెద్ద ఎల్లయ్య, పెద్ద మద్దిలేటి, పెద్ద లక్ష్మన్న, పరిగెల మధు తదితరులు పాల్గొన్నారు.

# బాబు, జగనన్న పాలనకు వ్యత్యాసం చూడండి

### దోపిడీ చంద్రన్నను నమ్మదు

### జనవరి నుండి రూ.3000 పెన్షన్

### గడప గడపలో ఎర్రకోట జగన్



**ఎమ్మిగనూరుప్రతినిధి, మేజర్‌న్యూస్ (నందవరం ) :** రాష్ట్రంలో గత ప్రభుత్వ పాలన చంద్రబాబుకంటే 2019 నుండి ఇప్పటివరకు వైసీపీ పాలన వైత్యాసం గమనించి, మరోమారు ముఖ్యమంత్రి గా సంక్షేమ సారథి జగనన్న ను చేసుకొందాం అంటూ ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రం నందవరం, కే పేట గ్రామాల్లో గడప గడపకు కార్యక్రమం ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ఆదేశాల మేరకు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టీడీపీ పాలనలో అరకొర సంక్షేమ పథకాలు ఆ పార్టీ వారికే అందేవని దీంతో పేదల అభ్యున్నతి చెందలేదన్నారు.బాబు పాలనకు.. జగనన్న పాలనకు చాలా వ్యాత్యాసం వుంది అన్నారు.. ఏనాడూ ప్రజల సంక్షేమ ం, అభివృద్ధి చంద్రబాబు కు పట్టలేదాన్నారు. వైఎస్సార్సీపీ పాలనలో సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటివద్దకే పథకాలు అందిస్తున్నట్లు వివరించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని వేంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పార్టీలకతీతంగా సంక్షేమ పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, మండల అధ్యక్షుడు శివారెడ్డి గౌడ్, ఎంపీడీఓ దశరథ రామయ్య, పేట శ్రీనివాసరెడ్డి సర్పంచ్ సావిత్రి.,కన్వీనర్లు, గృహా సారథులు, గ్రామ సచివాలయం సిబ్బంది, వాలెంటర్స్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై నిరసన



ప్రజాభిప్రాయసేకరణలో భాగంగా అభిప్రాయాన్ని బాక్స్‌లో వేస్తున్న గౌరు వెంకటరెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ ఆ పార్టీ నందికొట్కూరు ఇన్చార్జి గౌరు వెంకటరెడ్డి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆద్వర్యంలో పాణ్యం నియోజకవర్గం కల్లూరు అర్బన్ నంద్యాల చెక్ పోస్ట్ సర్కిల్ నందు ప్రజా అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి, అర్బన్ నాయకులు కాసాని మహేష్ గౌడ్, ధనుంజయ, విజయ్ యాదవ్, కిరణ్, కలాం, పాల్గొన్నారు.

# దేశాయితండాలో నీటి సమస్యను పరిష్కరించండి



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని దేశాయితాండలో నీటి సమస్యను పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి శ్రీరాములు అన్నారు. మంగళవారం ఎంపీడీవో సావిత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ గ్రామంలో నీటి సమస్యతో తాండ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గిత్తిరి రమేష్, సీఐటీయూ మండల కమిటీ అధ్యక్షుడు రంగస్వామి, నాగరాజు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి విశేష స్పందన



పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లోని పేదల ఇంటి వద్దకే ఉచిత కార్పొరేట్ వైద్యం అందించడమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని రామకొండ గ్రామపంచాయతీ సర్పంచ్ గౌరవ సలహాదారుడు, స్థానిక వైసీపీ నాయకులు పాటిల్ సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పెండేకల్లు జంక్షన్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ప్రజలు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త విజయకుమార్, సచివాలయం కన్వీనర్ ప్రకాష్‌రెడ్డి, వైసీపీ నాయకులు నాగరాజు, తహసీల్దార్ రవి, వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్, ఆప్తాలిక్ అసిస్టెంట్ హనుమంతరెడ్డి, పంచాయతీ కార్యదర్శి అంకాలప్ప, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### బాబు జైలు నుండి త్వరగా విడుదల కావాలని

# చర్చిలో ప్రార్థనలు

**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** 2024 ఎన్నికల్లో వైసీపీ పాలనకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ,బాబు అక్రమ అరెస్టుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల మద్దతు ఉందని ,వైసీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు నుండి కడిగిన ముత్యం వలే బయటకు వస్తారని డోన్ టిడిపి నియోజకవర్గ ఇంచార్జి ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం బేతంచర్ల నగర పంచాయతీ పరిధిలోని జెరూసలేం మందిరం నందు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నుండి త్వరగా విడుదల కావాలని రాష్ట్ర క్రిస్టియన్ కమిటీ కార్యదర్శి మేకల నాగరాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా ముఖ్య అతిధిగా డోన్ ఇంచార్జి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేవుని బిడ్డను అని చెప్పుకొని సైతాన్ ముసుగులో రాష్ట్ర ప్రజలందరిని మోసం చేస్తున్నారని అన్నారు.అదేవిధంగా 16 వ వార్డులో పట్టణ కార్యదర్శి షెక్షవాలి చౌదరి ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉన్నం ఎల్లా నాగయ్య, పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి రవీంద్ర నాయక్, తిరుమలేష్ చౌదరి, కౌన్సిలర్ రామాంజనేయులు, రామ్మూర్తి, నారాయణస్వామి, రూబిన్, వంశీకృష్ణ, అంజాద్, ఫయాజ్, కానాల అంజి, తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# బీసీల కులగణన విషయంలో కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక నిర్ణయం

**దేశంలో బీసీలకు మద్దతుగా నిలబడే ఏకైక పార్టీ ..కాంగ్రెస్ పార్టీ..**

**బిసి కులగణన పై సి డబ్ల్యుసిలో తీర్మానం చేసిన కాంగ్రెస్ పార్టీకి, మరియు రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు**

**ఆంధ్రప్రదేశ్‌లో బిసి కులగణన చేపట్టాలి..**

**నంద్యాల పార్లమెంట్ డిసిసి అధ్యక్షుడు జంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్..**




మాట్లాడుతున్న నంద్యాల డి సి సి అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ యాదవ్

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** బిసిల కులగణన విషయంలో కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని, దేశంలో బీసీల కులగణనకుకాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవ అంగీకారం తెలపడం చాలా సంతోషమని నంద్యాల డిసిసి అధ్యక్షుడు లక్ష్మి నరసింహయాదవ్ అన్నారు. మంగళవారంనంద్యాల పట్టణములో నంద్యాల పార్లమెంట్ డిసిసి అధ్యక్షుడు జె.లక్ష్మీ నరసింహయాదవ్ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీఅధికారంలో ఉన్న రాష్ట్రాల్లో వెంటనే కులగణన చేపట్టాలని రాహుల్ గాంధీ ఏఐసీసీ అధ్యక్షుడిని అడగడం వెంటనే ఆయన సి డ బ్ల్యు సి తీర్మానం చేయించడం చాలా సంతోషమని,కాంగ్రెస్ పార్టీకి 4 రాష్ట్రాల్లో అధికారంలో ఉంటే 3 రాష్ట్రాల్లో బీసీ ముఖ్యమంత్రులు ఉన్నారని,బీజేపి 10 రాష్ట్రాల్లో అధికారంలో ఉంటే కేవలం ఒక బీసీ ముఖ్యమంత్రి మాత్రమే ఉన్నారని, దేశంలో బీసీలు, మరియు ఎస్సీ ,ఎస్టీ,ల జనాభా తెలిస్తేనే వారి అభివృద్ధికి,విద్య,వైద్యం,ఆర్థిక, న్యాయానికి కృషి చేయడానికి మార్గాలు మరింత సుగమం అవుతుందని విద్య,ఉద్యోగ, ఆర్థిక,రాజకీయ సమానత్వం రావాలనే కులగణన చేపట్టాలి,మొన్న జరిగిన పార్లమెంట్‌లో మహిళ బిల్లులో కూడా బిసి,ఎస్సి,ఎస్టీ మైనారిటీలకు కూడా సబ్ కోట రిజర్వేషన్లు. కల్పించాలని కేవలం కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ ,మరియు సమాజ్ వాదీ పార్టీ,డియంకె,ఆర్జేడీ,పార్టీలు మాత్రమే సబ్ కోటా రిజర్వేషన్లు కావాలని అడిగారు,కానీ మన రాష్ట్రములో అధికారంలో ఉన్న జగన్ రెడ్డి ప్రభుత్వంకానీ, టీడీపీ ఎంపీ లు కానీ అడగలేదని ,దేశములో 60%బిసి జనాభా ఉన్నప్పటికి విద్య,ఉద్యోగ,రాజకీయాలలో కేవలం15% లోపలనే ఉన్నారని,బిసిల మీద ప్రేమ ఉంటే వెంటనే మన ఆంధ్రప్రదేశ్‌లో బిసి కులగణన చేపట్టాలని వారి డిమాండ్ చేసారు.కావున బిసి,ఎస్సి,ఎస్టీ, మైనారిటీ ప్రజలు ఇప్పటికైనా ఆలోచించి కాంగ్రెస్ వైపు రావాలని పిలుపునిచ్చారు. కనీసం ఇప్పటికైనా రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసుకుంటేనే మరొకసారి ఇందిరమ్మ రాజ్యం ఏర్పడుతుందని బీసీలకు, ఎస్సీలకు, ఎస్టీలకు, మైనార్టీలకు అన్ని రంగాల్లో సామాజిక న్యాయం జరగాలంటే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యంఅని అన్నారు. అనంతరం ఏఐసీసీ అధ్యక్షులు ,మల్లికార్జున ఖర్గేకు,రాహుల్ గాంధీకి, రఘు వీ రారెడ్డికి పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజుకి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.నంద్యాల పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య,డిసిసి ప్రధా నకార్యదర్శి డాక్టర్ గార్లపాటి మద్దులేటి స్వామి,మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు పఠా న్ ,పీసీసీ ప్రధాన కార్యదర్శి చింతలమోహన్‌రావు,రాష్ట్ర స్పోకెన్ పర్సన్ ఉకొట్టు వాసు,ఎస్సిసెల్‌జిల్లా అద్యక్షులు నాగలింగం, పాణ్యం కోఆర్డినేషన్ సభ్యులు సాంబశివుడు, స్టేట్ సోషల్ మీడియాకన్వీనర్‌యెస్.లక్ష్మన్న,డోన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై.శేఖర్,బాలకృష్ణ,షేక్షా వలి,పాల్గొన్నారు.

# 5 ఎకరాల్లో మిరప పంటను దున్నేసిన రైతు

**వైరస్ సోకడంతో మిరప పంట తొలగింపు**

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు నియోజకవర్గంలో దాదాపు 20 వేల ఎకరాల్లో మిరప పంటను బావులు, బోర్ల కింద రైతులు మిరప పంటను సాగు చేశారు. గోనెగండ్ల మండలంలో దాదాపు 2 వేల ఎకరాల్లో రైతులు మిరప పంట సాగు చేశారు. అయితే వర్షాలు లేని కారణంగా వాతవరణ మార్పు కారణంగా మిరప పంటకు వైరస్ వ్యాధి వృద్ధతమైంది.పొలాల్లో వేసిన పంటలకు వైరస్ సోకడంతో గోనెగండ్ల మండలంలో మిరప పంట పూర్తిగా దెబ్బతింది. మిరప చెట్లు కూడా ఎర్రగా మారి ఎండిపోవడంతో పాటు ఆకులు ముడుచుకోని పోవడంతో పంట ఎదగ లేకపోతుందని ఎన్ని మందులు పిచికారి చేసినప్పటికి వైరస్ అదుపులోకి రావడం లేదని రైతులు వాపోతున్నారు.ఈక్రమంలో గోనెగండ్ల మండలంలోదాదాపు 1000 ఎకరాలలో ఇప్పటికే మిరప పంటను తొలగించారు. సోమవారం గోనెగండ్లలో నివాసముంటున్న విష్ణు అనే రైతు తన పొలంలో సాగు చేసిన 5 ఎకరాల్లోని మిరప పంటను వైరస్ సోకడంతో మంగళవారం ట్రాక్టర్‌తో దున్ని వేశారు. ఎకరానికి రూ. 50వేలు పెట్టబడి అయిందని వైరస్ సోకండంతో పంటను ట్రాక్టర్‌తో దున్నివేసినట్లు రైతు తెలిపాడు. గత నాలుగు రోజుల ముందు గోనెగండ్లకు చెందిన కురువ నాగరాజు, వీరన్నలు కూడా మిరప పంటను తొలగించారని తెలిపారు.గోనెగండ్ల మండలంలో దాదాపు 2వేల ఎకరాల్లో మిరప పంటను రైతులు సాగు చేయగా వెయ్యి ఎకరాల్లో పంటను దున్నేశారని,మిగితా వెయ్యి ఎకరాల్లో పంట మిగిలి ఉన్నదని అది కూడా రైతులు దున్నేసే పరిస్థితుల్లో ఉన్నట్లు సమాచారం.



మిరప పంటను ట్రాక్టర్‌తో దున్నేస్తున్న దృశ్యం

# ఎజిఎఫ్ పోటీలకు ఎంపికైన శ్రీసుధ సిబిఎస్ఈ విద్యార్థులు

**డోన్, మేజర్‌న్యూస్:** ఈనెల 9వ తేదిన నంద్యాల జిల్లాలోని ఎస్‌పిజి స్కూల్ ఆవరణలో జరిగిన ఎస్‌జిఎఫ్ పోటీలకు డోన్ పట్టణం శ్రీసుధస్కూల్ సిబిఎస్ఈ నుండి ఇద్దరు విద్యార్థులు ఎంపికైయ్యారని శ్రీసుధ విద్యా సంస్థల గౌరవ డైరెక్టర్ సుదర్శన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం స్కూల్ నందు ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థులు దత్తసాయి, సందీప్‌కుమార్‌రెడ్డిలను అభినందించారు. దత్తసాయి చెస్ నందు, సందీప్‌కుమార్‌రెడ్డి బేస్‌బాల్ నందు ఉత్తమమైన ప్రతిభను కనబరచడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులను తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయులు నజీర్‌భాష, మహబూబ్‌భాష, సురేష్, అరుణ, శివలను స్కూల్ ప్రిన్సిపాల్ రంజన్, ఒలంపియాడ్ కోఆర్డినేటర్ పెద్దయ్య అభినందించారు. శ్రీసుధ స్కూల్ సిబిఎస్ఈ ప్రిన్సిపాల్ అహ్మద్‌నవాజ్ పాల్గొన్నారు.




విద్యార్థులను అభినందిస్తున్న స్కూల్ యాజమాన్యం, ప్రిన్సిపాల్, సిబ్బంది

# అపరిశుభ్రతను తొలగించండి

**– వ్యాధుల నుండి కాపాడండి – ముత్తుకూరు గ్రామస్తుల ఆవేదన**

**ఆస్పరి, మేజర్‌న్యూస్:**

గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో గ్రామంలో వీధులు బురదమయం అయ్యాయి. అంతేకాకుండా కేంద్రం నుంచి వచ్చే నిధులు విడుదల చేయడంలో నిర్లక్ష్యధోరణి వ్యవహరించడంతో గ్రామంలోని వీధులన్ని చెత్త చెదారం మురికినీటితో కంపుకొడుతున్నాయి. సీజనల్ వ్యాధులు ప్రబలి జ్వరాల బారిన పడుతున్నాం. గ్రామంలో అపరిశుభ్రతను తొలగించి వ్యాధులు రాకుండా కాపాడాలని ఆస్పరి మండలంలోనే ముత్తుకూరు గ్రామస్తులు గోవిందు, పెద్ద మునెప్పలు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో గ్రామస్తులు, అధికారులు గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను సరి చేయాలని, రోడ్లమీద మురికినీరు ఉండకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీకి మొర పెట్టుకున్న పట్టించుకోవడం లేదన్నారు. గ్రామానికి సమీపంలో నిల్వ ఉన్న హంద్రీవాగులోకి వృధా వర్షం నీరు వదలాలని ప్రజలు కోరారు.

# నర్సింగ్ సిబ్బంది సమయపాలన పాటించాలి

**– జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి**



మాట్లాడుతున్న సూపరింటెండెంట్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** ఆసుపత్రిలోని నర్సింగ్ సిబ్బంది సమయ పాలన పాటించాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి అన్నారు. మంగళవారం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి హాల్‌లో వివిధ విభాగాల హెచ్ఓడీలతో ఆరోగ్య శ్రీపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఎవరైనా విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రిలో ఆయా విభాగాధిపతులు వైద్యసిబ్బందిపై పర్యవేక్షణ చేయాలన్నారు. డాక్టర్లు ప్రభాకర్‌రెడ్డి, హేమనళిని, ఇక్బాల్‌హుస్సేన్, శ్రీనివాసులు, సీతారామయ్య, మంజులభాయ్, శ్రీలక్ష్మి, వెంకటరమణ, శివబాలనగాంజన్ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు పందికోన విద్యార్థులు ఎంపిక

**– వ్యాయామ ఉపాధ్యాయుడికి గ్రామస్థుల సన్మానం**

**పత్తికొండ టౌన్, మేజర్‌న్యూస్:** భారతీయ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పోటీల్లో పందికోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడల్లో మంచి ప్రతిభ కనపరిచి రాష్ట్ర స్థాయి క్రీడలకు అర్హత సాధించారు. అండర్ -17, అండర్-14 విభాగాల్లో బేస్‌బాల్ ఆటలో ఎం.వీరేష్, సీజి గోపినాథ్, అండర్-14 త్రోబాల్ పోటీల్లో ఈశ్వరయ్య రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని వ్యాయామ ఉపాధ్యాయుడు మధుసూదన్ తెలిపారు. అనంతరం విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడిని గ్రామస్థులు, పాఠశాల సిబ్బంది సమక్షంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ రహిమాన్, పాఠశాల విద్యాకమిటీ వైస్‌ఛైర్మన్ వీరాంజనేయులు, ఉపాధ్యాయులు రంగారెడ్డి, గ్రామ పెద్దలు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు

# వెలవెలబోయిన జగనన్న ఆరోగ్య సురక్ష

**ప్రజలకు అవగాహన కల్పించడంలో అధికారులు విఫలం..**



**పత్తికొండ టౌన్ టౌన్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు ఆరోగ్య భరోసా కల్పించడమేలక్ష్యం మం గళవారం స్థానికబాలుర హైస్కూ ల్లో రెండవ సచివాలయం సంబం ధించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సచివాలయానికి సంబంధించి5 6,7,8 ,9,10 వార్డులో వున్న ప్రజలుకు ఆరోగ్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు. 2వ సచివాలయానికి సంబంధించిన ప్రజలకు సచివాలయ సిబ్బంది సరైనటువంటి సమాచారంఇవ్వకపోవడం వలన జగనన్నఆరోగ్య సురక్ష శిబిరములో వైద్య నిమిత్తం ప్రజలు లేక వెలవెల పోయింది కేవలం ప్రజా ప్రతినిధులు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు సచివాలయ సిబ్బంది అంగన్వాడీ వర్కర్లు వాలంటీర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.ప్రజలకు అవగాహనకల్పించాల్సిన అధికారులుఅవగాహన కల్పించడములో వైఫల్యం చెందారని సంబంధిత అధికారులు సెలవుల్లోకి వెళ్లడం వలన ప్రజలు ఇబ్బందులు ఎదు ర్కోవాల్సి వచ్చిందని స్థానికులు ఆరోపించారు. సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం అధికారులు పర్యవేక్షణ లోపం వలన జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగపరచుకోలేక పోయామని ప్రజలు వాపోయారు కేవలంతక్కువ మంది మాత్రమే జగనన్న సురక్షలో వైద్యం చేయించు కున్నట్లు తెలుస్తుంది. పేద ప్రజల కోసం ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష ప్రవేశపెడితే అధికారులు నిర్లక్ష్యము కారణముగా పేద ప్రజలకు అందాల్సిన వైద్యం అందని ద్రాక్షగా మిగిలిపోతుందని ప్రజలు విమర్శిస్తున్నారు.

# ఖానా-ఖజానాకు విశేష స్పందన



మాట్లాడుతున్న కమిషనర్ భార్గవతేజ

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** నగరంలోని బిర్లాగేట్ ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద ఏర్పాటు చేసిన ఖానా-ఖజనా నందు ఈ నెల 5, 6, 7వతేదీల్లో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవతేజ తెలిపారు. అందుకుగాను నగర ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెఇపారు. నిరుపయోగ ప్రదేశానికి రూ.1.83కోట్లతో అభివృద్ధి చేసి ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పామన్నారు. మహానగరాలకే పరిమితమైన ఈట్-స్ట్రీట్‌ను కర్నూలు నగరంలో ఏర్పాటు చేయడం సంతోషకమైన విషయమన్నారు. అనేక ఉట్టి పడే కార్యక్రమాలతో ఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహించామని, దాదాపు 10వేలమందికిపై తిలకించారని కమిషనర్ వెల్లడించారు. ఈట్-స్ట్రీట్ వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగ ఎందరికో ఉపాధి కూడా లభిస్తుందన్నారు. నగర ప్రజలకు సరికొత్త అనుభూతులను అందించాలన్నదే తమ లక్ష్యమన్నారు. ప్రజల సహకారంతో మరిన్ని వినూత్న కార్యక్రమాలను చేపడతామని, నగర పాలక సంస్థకు ప్రజల సహకారం కూడా ఎప్పటకి ఇలాగే కొనసాగాలని కమిషనర్ కోరారు.